పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

పెరుగుతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలు

సంపుటి : 14 | సంచిక :71 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 11-03-2026 | పేజీలు :12 | వెల :03/-

కేసీఆర్‌పై ఉద్యమ కేసు కొట్టివేత

తెలంగాణ ఉద్యమ సమయంలో సకల జనుల సమ్మె సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితరులపై నమోదైన కేసును నాంపల్లి కోర్టు కొట్టివేసింది.తెలంగాణ వార్తలు 2011లో బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో సకల జనుల సమ్మెలో పాల్గొన్నందుకు కేసీఆర్, కేటీఆర్, పద్మారావు, శంభీపూర్ రాజు, దాసోజు శ్రవణ్ కుమార్, కోదండరామ్ సహా 22 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నమోదైన కేసులన్నింటినీ తొలగించాలని స్వరాష్ట్ర ఆవిర్భావం తర్వాత కేసీఆర్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినప్పటికీ ఈ కేసును తొలగించలేదు. దీంతో జీవో 167 ప్రకారం ఈ కేసును కూడా తొలగించాలని కోరడంతో అందుకు కోర్టు అంగీకరించిందని, కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించిందని న్యాయవాది జక్కుల లక్ష్మణ్ తెలిపారు.

టీమిండియాకు బిసిసిఐ భారీ నజరానా

బిసిసిఐ : ప్రపంచ విజేతగా నిలిచిన టీమిండియాకు బిసిసిఐ భారీ నజరానా ప్రకటించింది. టి 20 ప్రపంచ కప్ లో వరుసగా రెండో సారి ఛాంపియన్ గా అవతరించి టీమిండియా కొత్త రికార్డు నెలకొల్పింది. అహ్మదాబాద్ లో జరిగిన ఫైనల్ లో న్యూజిలాండ్ పైన ఏకపక్షంగా విజయం సాధించి.. మూడో సారి ప్రపంచ కప్ ను సొంతం చేసుకుంది. దీంతో.. ఇప్పటికే విజేతకు దక్కాల్సిన ప్రైజ్ మనీ ఐసిసి ప్రకటించింది. తాజాగా భారత జట్టుకు బిసిసిఐ భారీ నజరానా అందించేందుకు సిద్ధమైంది. టీం సభ్యులను అభినందించింది. టి 20 ప్రపంచ కప్ లో విజేతగా నిలిచిన టీమిండియాకు వరుసగా నజరానాలు అందుతున్నాయి. ప్రపంచ విజేతగా నిలిచిన టీమిండియాకు ఐసీసీ 3 మిలియన్ అమెరికన్ డాలర్లను బహుమతిగా ఇచ్చింది. మన భారత కరెన్సీలో దీని విలువ సుమారు రూ.27.48 కోట్లు. గత వరల్డ్ కప్‌తో పోలిస్తే ఈసారి ప్రైజ్ మనీ దాదాపు రూ.4 కోట్లు పెరగడం విశేషం. ఇక రన్నరప్‌గా నిలిచిన న్యూజిలాండ్ జట్టుకు దాదాపు రూ.14.65 కోట్లు దక్కాయి.

నాన్న మీ కల నెరవేరింది కానీ మీరు లేరు: రింకూ

టీమిండియా టీ20 ప్రపంచకప్ గెలిచిన చారిత్రక సమయంలో స్టార్ క్రికెటర్ రింకూ సింగ్ తన తండ్రిని గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యాడు. తన తండ్రి ఖంచంద్ సింగ్ ఇటీవల మరణించడంతో, ఈ విజయాన్ని ఆయనకు అంకితం చేస్తూ సోషల్ మీడియాలో ఎమోషనల్ సందేశం పంచుకున్నాడు. నాన్న నేర్పిన క్రమశిక్షణ వల్లే ఈ స్థాయికి చేరానని, కానీ ఈ సంతోషాన్ని పంచుకోవడానికి ఆయన లేకపోవడం తీరని లోటని రింకూ ఆవేదన వ్యక్తం చేశాడు. కర్తవ్యమే ముఖ్యమని పోరాడిన వైనం. టోర్నీ మధ్యలోనే తండ్రిని కోల్పోయినప్పటికీ, రింకూ సింగ్ తన బాధ్యతను విస్మరించకుండా జట్టు కోసం మైదానంలోకి దిగాడు. అంత్యక్రియలు ముగిసిన వెంటనే వెస్టిండీస్‌తో మ్యాచ్ కోసం సిద్ధమై తన వృత్తి పట్ల ఉన్న నిబద్ధతను చాటుకున్నాడు.ఈ ప్రపంచకప్‌లో రింకూ బ్యాటర్‌గా ఆశించిన స్థాయిలో రాణించలేకపోవడంతో జట్టు మేనేజ్‌మెంట్ సంజూ శాంసన్ కు అవకాశం ఇచ్చింది. శాంసన్ కీలక ఇన్నింగ్స్‌లు ఆడి భారత్ కప్పు గెలవడంలో ప్రధాన పాత్ర పోషించాడు.

'ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ హబ్'గా ఏపీ రాష్ట్రం

ఆంధ్రప్రదేశ్‌ను 'ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్'గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా నిర్దేశించారు. మంగళవారం సచివాలయంలో గనుల శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 'ఆంధ్రప్రదేశ్ టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్ ఏర్పాటు, పెట్టుబడుల ఆకర్షణ వంటి కీలక అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఇందుకు రాష్ట్ర తీరప్రాంతంలో లభించే విలువైన బీచ్ సాండ్ వంటి ఖనిజ సంపదను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. వీటిలో ప్రధానంగా ఇల్మెనైట్, రుటైల్, జిర్కాన్, మోనాజైట్, గార్నెట్, సిల్లిమనైట్ వంటి వ్యూహాత్మక ప్రాధాన్యమున్న ఖనిజాలు ఉన్నట్లు తెలిపారు. ఈ బీచ్ సాండ్ మినరల్స్ నుంచి వచ్చే ఉత్పత్తులు పెయింట్స్, కాస్మెటిక్స్, ఫార్మా రంగాలతో పాటు ఏరోస్పేస్, రక్షణ, శస్త్రచికిత్స పరికరాలు, సెరామిక్స్, ఎలక్ట్రానిక్స్, అణు ఇంధనం, అణు రియాక్టర్ల విడిభాగాల తయారీ వంటి అత్యంత కీలకమైన పరిశ్రమలకు అవసరమని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

ఇరాన్ యుద్ధం త్వరలో ముగుస్తుంది- ట్రంప్

ఇరాన్ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్న వేళ అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఈ ఘర్షణ త్వరలోనే ముగిసే అవకాశముందని ఆయన పేర్కొన్నారు.(మధ్యప్రాచ్యంలో పెరిగిన ఉద్రిక్తతలు. ఇజ్రాయెల్ ఒకవైపు ఇరాన్‌పై భారీ దాడులు కొనసాగిస్తుండగా, మరోవైపు ఇరాన్ అమెరికా మరియు ఇజ్రాయెల్‌కు చెందిన సైనిక స్థావరాలు ఉన్న గల్ఫ్ దేశాలపై దాడులు చేస్తోంది. ఈ యుద్ధం కారణంగా ప్రపంచ చమురు మార్కెట్‌లో భారీ ప్రభావం కనిపిస్తోంది. గల్ఫ్ దేశాల నుంచి చమురు సరఫరా అంతరాయం కలగడంతో ధరలు గణనీయంగా పెరిగాయి.

'ఖర్గ్ ఐలాండ్'పై ట్రంప్ కన్ను

పశ్చిమాసియాలోని పర్షియన్ గల్ఫ్‌లో ఇరాన్ తీరానికి దాదాపు 25 కిలోమీటర్ల దూరంలో 'ఖర్గ్' ఉంటుంది. 20 చదరపు కిలోమీటర్ల అతి తక్కువ వైశాల్యంతో ఉన్నప్పటికీ.. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు ఇది వెన్నెముకగా చెప్తారు. ఇరాన్ చమురు ఎగుమతుల్లో 90 శాతం వాటా దీనిదే. అమెరికా ఆంక్షలు విధించినప్పటికీ, 2024లో ఈ ద్వీపం నుంచి చమురు ఎగుమతుల ద్వారా ఇరాన్ 78 బిలియన్ డాలర్లను ఆర్జించింది. దీన్ని బట్టి ఇరాన్ ఆర్థిక వ్యవస్థ నడవాలంటే ఇక్కడి చమురు ఎగుమతులే కీలకమన్న విషయం అర్థమవుతున్నది. ఖర్గ్‌లోని లోడింగ్ టర్మినళ్లు రోజుకు ఏడు మిలియన్ బ్యారెళ్ల చమురును హ్యాండిల్ చేయగలవని నివేదికలు చెప్తున్నాయి.పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మొదలుకావడానికి ముందు ఖర్గ్ నుంచి రోజుకు 1.5 మిలియన్ బ్యారెళ్ల చమురును ఎగుమతి చేసిన ఇరాన్.. ఘర్షణలు మొదలైన తర్వాత ఈ ఎగుమతులను 4 మిలియన్ బ్యారెళ్లకు పెంచింది. యుద్ధానికి అవసరమైన నిధుల కోసమే ఇలా చేసినట్టు విశ్లేషకులు చెప్తున్నారు. ఖర్గ్‌లో ఉత్పత్తి అవుతున్న చమురు ఎగుమతితో ఆర్థికంగా బలోపేతమవుతున్న ఇరాన్‌ను.. దీర్ఘకాలంలో దెబ్బతీయలేమని ట్రంప్ గ్రహించినట్టు వినికిడి.ఆ ద్వీపంపై దాడులు జరిపి ఇరాన్‌ను వ్యూహాత్మకంగా దెబ్బతీయాలని ఆయన యోచిస్తున్నట్టు సమాచారం. ఖర్గ్‌పై దాడులు చేస్తే ఇరాన్‌ను దెబ్బతీయవచ్చన్న విషయం నిజమైనప్పటికీ, ఈ చర్య అటు అమెరికాకు, ఇటు ఇజ్రాయెల్‌కు కొత్త ఇబ్బందులు.

ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ రాజీనామా

ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో కీలక మార్పు చోటుచేసుకుంది. ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పీటర్ ఎల్బర్స్ తన పదవికి రాజీనామా చేశారు. గత కొన్ని నెలలుగా కంపెనీ ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వ్యక్తిగత కారణాలతో రాజీనామా..పీటర్ ఎల్బర్స్ వ్యక్తిగత కారణాల వల్ల తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు బోర్డుకు పంపిన లేఖలో పేర్కొన్నారు. తన నోటీసు పీరియడ్‌ను కూడా రద్దు చేయాలని కోరినట్లు సమాచారం. కంపెనీ ప్రకటన ప్రకారం మార్చి 10 నుంచి ఈ రాజీనామా అమల్లోకి వచ్చింది.కొత్త సీఈఓ నియామకం జరిగే వరకు ఇండిగో మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ భాటియా సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షించనున్నారు. విమానయాన సంస్థలో సేవా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం, వినియోగదారులకు నమ్మకమైన సేవలు అందించడం ప్రధాన లక్ష్యమని ఇండిగో బోర్డు తెలిపింది.

25 రోజుల తర్వాతే గ్యాస్ బుకింగ్

న్యూఢిల్లీ : 25 రోజుల తరువాతే గ్యాస్ రీ ఫిల్ బుకింగ్ చేసుకోవాలని కేంద్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దేశంలో నెలకొన్న గ్యాస్ కొరతతో సిలిండర్ బుకింగ్ వ్యవధిని పెంచుతున్నట్లు పేర్కొంది. ఇప్పటివరకూ 21 రోజుల తరువాత రీఫిల్ బుక్ చేసుకోవచ్చుననే నిబంధన ఉంది. ఆ నిబంధనను కేంద్రం సవరించింది. రీ ఫిల్ బుకింగ్ గడువును 25 రోజులకు పొడిగించడం ద్వారా ప్రభుత్వం బుకింగ్‌లను నియంత్రిస్తోంది. పూర్తిస్థాయిలో గ్యాస్ నిల్వలు ఉన్నాయని చెబుతోన్న కేంద్రం మరోవైపు బుకింగ్ సమయాన్ని అమాంతం పెంచడం గృహ వినియోగదారులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో 55 రోజులకోసారి బుక్ చేసుకునేవారు సైతం ప్రస్తుత పరిస్థితుల్లో 15 రోజులకే బుక్ చేస్తున్నారని, అందువల్లే గడువు పెంచుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

ప్రి క్వార్టర్స్‌కు బాంబ్రీ జోడీ

ఇండియానా వెల్స్ టెన్నిస్ టోర్నీ

న్యూయార్క్: ఇండియానా వెల్స్ టెన్నిస్ టోర్నీ ప్రి క్వార్టర్‌ఫైనల్లోకి యుకీ బాంబ్రీ జంట ప్రవేశించింది. స్వీడన్ ఆటగాడు ఆండ్రీ గోరెన్సన్‌తో జతకట్టిన బాంబ్రీ.. మంగళవారం జరిగిన రెండోరౌండ్ మ్యాచ్‌లో వరుససెట్లలో ఫ్రాన్స్ జంటను ఓడించారు. ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో బాంబ్రీ జంట 6-1, 6-3తో వరుససెట్లలో ప్రత్యర్థి జంటను ఓడించి ప్రి క్వార్టర్స్‌కు చేరారు.

సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులపై దృష్టి

తెలుగు వైభవాన్ని చాటేలా అమరావతి

సిఆర్‌డిఎ అథారిటీ సమావేశంలో సిఎం ఆదేశం

రాష్ట్ర రాజధాని అమరావతి లో సెల్ఫ్‌ఫైనాన్స్ ప్రాజెక్టులు చేపట్టేలా అధికారులు దృష్టిసారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. సిఆర్‌డిఎ అథారిటీ 59వ సమావేశం మంగళవారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగింది. తెలుగు వైభవాన్ని చాటేలా భావితరాలకు అందించేలా అమరావతిని రూపొందించాలనీ సూచించారు.

జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు

రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానా విధింపు.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు "రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో నంద్యాల జిల్లాలోని పోలీస్ స్టేషన్ ల పరిధిలో పట్టణ/గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన ప్రాంతాలలో, కూడళ్లలో ప్రజలతో పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ బాష , శ్రీశైలం శ్రీ బ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శనం నిమిత్తం మోటార్ సైకల్ పై వచ్చే భక్తులు రోడ్డు ప్రమాదలను నివారించేందుకు తప్పనిసరిగా హెల్మెట్ దరించాలని ,వేగం తగ్గించి వాహనాన్ని నడపాలని కోరారు . ముఖ్యంగా ఘాట్ రోడ్డు నందు వున్నా మలుపులు వద్ద ముందు వెళు చున్న వాహనాన్ని ఎట్టి పరిస్థలల్లో ఓవర్ టేక్ చెయ్యరాదని అవగాహన కల్పించడం జరిగింది. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సులు వాహనాలకు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని మరియు పరిమితికి మించి ప్రయాణికులను సరుకులను రవాణా చేయరాదు అని తెలిపారు. మోటార్ సైకిల్లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసు అధికారులు సూచించిన నియమ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

అంజుమన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 19, ఉచిత ముస్లీం సామూహిక వివాహాలు

నిఖా ఖర్చులు భరించి, వధువుకు రు.50,000/- బహుకరణ.

నశ్యం అబ్దుల్ ఖుద్దూస్.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల అంజుమన్ సంస్థ ముస్లిం సమాజం కోసం పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించటం, పేద ముస్లీం యువతులకు ఉచిత సామూహిక వివాహాలు ప్రతి సంవత్సరం రెండు మూడు సార్లు చేయడం విదితమే. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం ఏప్రిల్ 19, ఆదివారం పేద ముస్లిం యువతులకు సామూహిక వివాహాలు నిర్వహించనున్నట్లు అంజుమన్ అధ్యక్షులు నశ్యం అబ్దుల్ ఖుద్దూస్ తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో నివసిస్తూ అంజుమన్ షాది ఖానా లో సామూహిక వివాహాలు చేయదలచిన పేద ముస్లిం వధువుకు 18, వరుడికి 21 సంవత్సరాలు ఉన్నవారు దరాఖాస్తు చేసుకోవచ్చన్నారు. అంజుమన్ షాది ఖానాలో ఉచిత దరాఖాస్తులు పొంది, వధువరుల ఆధార్, రెండేసి పాస్ పోర్ట్ ఫోటోలు, అమ్మాయి బ్యాంక్ పుస్తకం జిరాక్స్ కాపీలు జత చేసి 12,ఏప్రిల్ 2026 లోపు అంజుమన్ ఆఫీసులో దరాఖాస్తు చేసుకోవాలని, సామూహిక వివాహాలు 19 ఏప్రిల్ 2026, ఆదివారం ఉంటాయని ఖుద్దూస్ తెలిపారు. నిఖా ఖర్చులు భరించి వధువుకు రూ.50,000/- నగదు చెక్కు వివాహం రోజే బహూకరించునున్నట్లు అంజుమన్ అధ్యక్షులు ఖుద్దూస్ తెలిపారు. ఈ సమాచారం మస్జిద్ మాములు, ప్రజా సంఘాలు విస్తృతంగా ప్రచారం చేయాలని అంజుమన్ కమిటి కోరింది. పేద ముస్లీం తల్లితండ్రులు తమ పిల్లలకు సామూహికంగా వివాహాలు చేయుటకు ముందుకు రావాలని అంజుమన్ ఆహ్వానిస్తుంది.

పేదలకు కొండంత అండగా 'సీఎం రిలీఫ్ ఫండ్'

పాణ్యం నియోజకవర్గంలో రూ. 36.56 లక్షల విలువైన చెక్కుల పంపిణీ. 47 మంది లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, సీనియర్ నేత గౌరు వెంకట రెడ్డి. కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుంది: ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి.

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తుందని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, పాణ్యం నియోజకవర్గానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 36,56,765/- (ముప్పై ఆరు లక్షల యాభై ఆరు వేల ఏడు వందల అరవై ఐదు రూపాయల) విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గం ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి కూడా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ప్రభుత్వం అండగా ఉంటుంది: ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ.. అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సహాయాన్ని అందిస్తోందన్నారు. వైద్య ఖర్చుల భారం మోయలేక ఇబ్బంది పడే ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఆమె స్పష్టం చేశారు. లబ్ధిదారుల హర్షం: ప్రభుత్వం నుండి పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందడం పట్ల లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చరిత రెడ్డి , గౌరు వెంకట రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని తమకు త్వరగా చెక్కులు అందేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో 'కబ్జా' పర్వం.. రోడ్లు, పార్కులే లక్ష్యం

బరితెగించిన భూబకాసురులు.. పేదల కలల నిలయం విచ్ఛిన్నం! తహశీల్దార్ ఆంజనేయులు, సీఐ విక్రమ్ సింహకు కాలనీ వాసుల ఫిర్యాదు. ప్రశ్నిస్తే దౌర్జన్యం.. 'ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోమంటూ' బెదిరింపులు.

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కల్లూరు మండలం పందిపాడు ఇందిరమ్మ కాలనీలో భూ కబ్జాదారులు బరితెగించారు. ప్రభుత్వ లేఅవుట్ ప్రకారం ప్రజల సౌకర్యార్థం కేటాయించిన రోడ్డు స్థలాలను, పార్కులను రాబందుల్లా పీక్కుతింటున్నారు. సుమారు 2500 మంది నిరుపేదల ఆశలపై నీళ్లు చల్లుతూ, ప్రభుత్వ భూమిని యథేచ్ఛగా ఆక్రమించి ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. 2010వ సంవత్సరంలో ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ కాలనీలో ప్లాట్లు కేటాయించింది. లేఅవుట్ నిబంధనల ప్రకారం నాలుగు భారీ పార్కులు, విశాలమైన రోడ్లు, ఖాళీ స్థలాలను వదిలారు. కానీ, ప్రస్తుతం ఈ కాలనీలో భూముల ధరలకు రెక్కలు రావడంతో కబ్జాదారుల కన్ను ఈ ప్రజా ఆస్తులపై పడింది. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు స్థలాలు, పార్కు స్థలాల్లో ప్లాట్లు వేసి అమాయకులకు అంటగడుతూ కోట్లు గడిస్తున్నారు. దౌర్జన్యమే వారి ఆయుధం: ఈ అక్రమాలపై కాలనీ వాసులు రాము, శేఖర్ రెడ్డి, అన్వర్ భాష, మంగళవారం కల్లూరు తహశీల్దార్ కె. ఆంజనేయులు, నాలుగో పట్టణ సీఐ విక్రమ్ సింహను కలిసి వినతిపత్రం అందజేశారు. కబ్జాదారులను ప్రశ్నిస్తే వారు ఎదురుదాడికి దిగుతూ దౌర్జన్యం చేస్తున్నారని, "ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి.. మాకు తిరుగులేదు" అంటూ బరితెగిస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కఠిన చర్యలు తీసుకోవాలి: తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని కాలనీ లేఅవుట్‌ను పరిశీలించాలని, ఆక్రమణకు గురైన రోడ్డు, పార్కు స్థలాలను స్వాధీనం చేసుకోవాలని

కాలనీ నివాసులు రాము, అన్వర్ భాషా, శేఖర్ రెడ్డి, మౌలాలి, శ్రీదేవి, ప్రసాద్, నాగరాజు తదితరులు డిమాండ్ చేశారు. భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, పేదల ఆస్తులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన అధికారులు విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

భవిష్యత్తు ఆరోగ్యానికి భద్రత -గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకాలు

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

9 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు హెచ్ పి వి (వుమన్ పాపిలోమా వైరస్) టీకా వేయించడం ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను పూర్తిగా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా తెలిపారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని గాంధీనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలకు చిన్న వయస్సులోనే హెచ్ పి వి టీకా వేయించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చన్నారు. అందువల్ల 9 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలందరికీ ఈ టీకా తప్పనిసరిగా అందేలా ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంపై తల్లిదండ్రులకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మానవ శరీరానికి సహజసిద్ధంగా ఉండే వ్యాధి నిరోధక శక్తి (ఇమ్యూనిటీ) గురించి వివరించిన కలెక్టర్, పుట్టినప్పటి నుంచి తల్లి పాల ద్వారా లభించే సహజ రోగనిరోధక శక్తి తో పాటు, టీకాల ద్వారా ఏర్పడే సంపాదిత రోగనిరోధక శక్తి ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. చిన్నతనం నుంచే ఆశా కార్యకర్తలు, ఏ ఎన్ ఎం ల ద్వారా అందించే టీకాలను సకాలంలో వేయించుకోవడం వల్ల భవిష్యత్తులో అనేక వ్యాధులను నివారించవచ్చన్నారు. జలుబు, దగ్గు వంటి అంటువ్యాధులతో పాటు మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్, కిడ్నీ సమస్యల వంటి దీర్ఘకాలిక వ్యాధుల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్ సి డి 4.0 సర్వే ద్వారా ప్రతి ఇంటి ఆరోగ్య వివరాలను సేకరించి ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకునే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధుల గుర్తింపుకు సంబంధించి నిర్వహిస్తున్న ఎన్ సి డి 4.0 సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సచివాలయం పరిధిలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆరోగ్య సమాచారం ఏఎన్ఎం ల వద్ద అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతున్నా లేదా బయట నగరాల్లో చికిత్స పొందుతున్నా వారి వివరాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, మందులు ప్రతి రోగికి అందుతున్నాయో లేదో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సేకరించిన ఆరోగ్య

వివరాలను వెంటనే ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యాధులు సోకిన తర్వాత చికిత్స చేయడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. చిన్నతనం నుంచే పిల్లలకు అవసరమైన అన్ని రకాల టీకాలను సకాలంలో వేయించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డా. శ్రీదేవి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. సుదర్శన్, ఇతర వైద్యాధికారులు, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో ఉద్యోగాల పేరుతో మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ భారీ బురిడీ. బాధితుల ధర్నా

పల్లె వెలుగు ఎమ్మిగనూరు.

మంగళవారం ఎమ్మిగనూరు పట్టణం సోమప్ప సర్కిల్లో ఉద్యోగాల పేరుతో మోసం చేసి 40 లక్షల పైచిలుకు నిలువనా ముంచిన నజీర్ ను శిక్షించి తమకు రావలసిన డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు మానవహారం ఏర్పాటు చేయడం జరిగింది. బాధితులకు మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండగా నిలబడి ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేసి ఇప్పుడు నాకేమీ సంబంధం లేదంటున్న నజీర్ తిరిగి బాధితులకు డబ్బులు ఇచ్చేదాకా దళిత ప్రజా సంఘాల తరఫున మేమంతా తోడుగా ఉండి వారికి న్యాయం చేసేదాకా పోరాడుతామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. న్యాయం జరగలేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని దిష్టిబొమ్మ దహనం చేస్తామని, ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని, అలాగే నజీర్ ఇంటిని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

బాధితురాలు గంగమ్మ మాట్లాడుతూ ఒక్కొక్కరి దగ్గర రెండు లక్షల యాభై వేలు వసూలు చేసి ఉద్యోగాలు ఇప్పించకుండా నజీర్ మమ్మల్ని నట్టేట ముంచేసాడని ఆరోపించారు.మరొక బాధితుడు అశోక్ మాట్లాడుతూ తన తండ్రి నా ఉద్యోగ నిమిత్తం నజీర్ కు రెండు లక్షల యాభై వేల రూపాయలు ఇచ్చాడని సంవత్సరాల తరబడి నిరీక్షించిన ఉద్యోగం రాలేదని తిరిగి మా డబ్బులు మాకు ఇవ్వమని అడిగితే ఆయన ముఖం చాటేసాడని తెచ్చిన డబ్బులకు వడ్డీలకు వడ్డీలు పెరిగిపోయాయని ఆ వడ్డీలు కట్టే స్తోమత లేక మా నాన్న బ్రెయిన్ స్ట్రోక్ తో చనిపోవడం జరిగిందని అన్నారు. తన తండ్రి చావుకు కారణమైన నజీర్ నుండి తమకు రావలసిన డబ్బులు అధికారులు ఇప్పించి తమకు న్యాయం చేయాలని ఆయన పత్రిక ముఖంగా వాపోయాడు. బాధితులు 15 మంది నిన్నటి దినమున కర్నూలు కలెక్టర్ ఆఫీసులో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరై తమను మోసం చేసిన వ్యక్తిపై ఫిర్యాదు చేశామని అధికారులు కేసును పారదర్శకమైన విచారణ చేయిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.మాకు న్యాయం జరుగని పక్షంలో తమకు చావు తప్ప మరొక మార్గం లేదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహా నాయకుడు నరసన్న తో పాటు చాకలి వెంకటేష్, హనుమంతు, కృష్ణ,వి ఈరన్న, పి అశోక్, టి రామాంజనేయులు,బి గంగమ్మ, గోనెగండ్ల రాజు, ఎండి రియాజ్, కటికే హాసన్, కౌలు రాజు,జి అశోక్,వీరేష్,బాలు తదితర బాధితులు పాల్గొన్నారు.

నంద్యాలలో ముందస్తు పన్ను (అడ్వాన్స్ టాక్స్) చెల్లింపుపై అవగాహన సదస్సు

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల మధుమణి కాన్ఫరెన్స్ హాల్ నందు ఆదాయపు పన్ను శాఖ ఆధ్వర్యంలో ఈరోజు "ముందస్తు పన్ను (అడ్వాన్స్ టాక్స్) చెల్లింపు" పై ప్రత్యేక అవగాహన సదస్సు ఇన్కమ్ టాక్స్ అధికారి మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఆదాయపు పన్ను శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పన్ను చెల్లింపుదారులు సకాలంలో పన్ను చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు దేశాభివృద్ధిలో దాని ప్రాముఖ్యతను అధికారుల వివరించారు. బాధ్యతాయుతమైన పౌరులు: ప్రతి పన్ను చెల్లింపుదారుడు ముందస్తు పన్నును నిర్ణీత గడువులోగా చెల్లించి దేశ నిర్మాణంలో తమ వంతు సహకారాన్ని అందించాలని అధికారులు కోరారు. జరిమానాల నివారణ: సకాలంలో ముందస్తు పన్ను చెల్లించడం ద్వారా అదనపు వడ్డీ మరియు జరిమానాల నుండి తప్పించుకోవచ్చని అవగాహన కల్పించారు. పారదర్శకత: పన్ను చెల్లింపు ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు మరియు ప్రజలలో ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆదాయపు పన్ను కార్యాలయ అధికారులు, కె.వి రంగారావు ఆడిటర్లు పాలూరు గోపికృష్ణ బి.గోపాలకృష్ణ సుబ్బయ్య భరత్ తదితరులు స్థానిక వ్యాపారవేత్తలు మరియు పన్ను సలహాదారులు పాల్గొన్నారు.

రైతులందరూ ఈ పంట రబీ-2025-26 సం!!పంట నమోదు ముసాయిదా వివరాలు సరిచూసుకోండి

మండల వ్యవసాయ అధికారులు..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

గడివేముల మండల గ్రామ పరిధిలో ఉన్న రైతులు రబీ సీజన్ 2025-26 లో రెవెన్యూ శాఖ మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది కలిసి పంట వేసిన ప్రతి పొలము తిరిగి 11,593 మంది రైతులకు 27,419 ఎకరాలకు పంట నమోదు చేయడం జరిగింది. పంట నమోదు రబీ-2025-26 ముసాయిదా జాబితా ను మీ గ్రామం లోని రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శించడం జరిగింది. రైతులు జాబితాను పరిశీలించి రైతు పేరు, విస్తీర్ణం, పంట, నీటి వసతి ఇతర ఏమైన పొరపాట్లు ఉంటే గ్రీవెన్స్ రూపంలో ఈ నెల 14 వ తేదీలోపు అర్జీ అందజేసి రైతు సేవ కేంద్రం సిబ్బందికి తెలియజేసి సరిచేసుకోవాలి . అలాగే మీ గ్రామంలోని రైతు సేవ కేంద్రం నందు రైతు వేలి ముద్రలు (రైతు, కేవైసీ తప్పకుండా వేయాలి. వేలి ముద్రలు వేసిన రైతులకు మాత్రమే పంట కొనుగోలు అయిన జొన్నలు, మొక్కజొన్న, కందులు, శనగ మరియు ఇతర ప్రభుత్వ పథకాలు పొందుతారు.మార్పులు చేర్పులు తర్వాత ఈనెల 14 వ తారీఖున ప్రచురించే తుది జాబితాల్లో ఎటు వంటి సవరణలు చేయడం కుదరదు కావున రైతులందరూ తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని తెలిపారు. ఈ పంట రబీ-2025-26 పంట నమోదు ముసాయిదా వివరాలు గడివేముల గ్రామం రైతు సేవా కేంద్రంలో ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల

వ్యవసాయ అధికారి జీకే. పవన్ కుమార్ గారు, పంచాయతీ సెక్రెటరీ. అంకన్న, విలేజ్ రెవెన్యూ అధికారులు వెంకటకృష్ణ ,నాయుడు , గ్రామ వ్యవసాయ సహాయకులు విజయ రాజు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

పంటలు ఎండుతున్నయి.. నీళ్లివ్వండి -రైతులు

వరి పొలాలు ఎండిపోతున్నాయి.. నీళ్లివ్వండి మహాప్రభో అంటూ ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం బ్రాహ్మళ్లకుంటకు చెందిన రైతులు సోమవారం ఆందోళనకు దిగారు. ఖమ్మం జిల్లా బ్రహ్మళ్లకుంట రైతుల ఆందోళన. వరి పొలాలు ఎండిపోతున్నాయి.. నీళ్లివ్వండి మహాప్రభో అంటూ ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం బ్రాహ్మళ్లకుంటకు చెందిన రైతులు సోమవారం ఆందోళనకు దిగారు. పులిగొండం చెరువు (ప్రాజెక్టు) కింద బ్రాహ్మళ్లకుంటకు చెందిన సుమారు 200 మంది రైతులు 300 ఎకరాలు సాగు చేస్తున్నారు. ముప్పై ఏండ్ల నుంచి ఇదే ప్రాజెక్టు కింద వరి సాగు చేస్తున్నామని, కానీ ఎకో టూరిజం పేరిట ప్రభుత్వం నీళ్లు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నదంటూ రైతులు ఎకో టూరిజం గేటు వద్ద నిరసన తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద మహిళా రైతులతో కలిసి పెద్దఎత్తున నినాదాలు చేశారు. చెరువును నమ్ముకొనే వ్యవసాయం చేసుకుంటున్నామని తెలిపారు. వరి పొట్టదశకు వచ్చిన సమయంలో తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా తమను పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఆవేదన చెందుతున్నారు.

అర్బన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

పల్లె వెలుగు చిలకలూరిపేట క్రైమ్.

గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి మంగళవారం చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. వార్షిక తనిఖీలలో భాగంగా స్టేషన్‌కు చేరుకున్న ఆయన, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు స్టేషన్ ప్రాంగణాన్ని ముమ్మరంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలు సంతృప్తికరంగా ఉన్నప్పటికీ, నేరాల సంఖ్యను తగ్గించేందుకు సిబ్బంది పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు న్యాయం చేయాలని సిబ్బందికి సూచించారు.క్షేత్రస్థాయిలో పోలీసులకు ఉన్న సిబ్బంది కొరత మరియు ఇతర సమస్యలను గుర్తించినట్లు తెలిపిన ఐజీ, వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా, ప్రజలకు అందుబాటులో ఉంటూ నేర నియంత్రణకు కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు.

ఉగాది పండుగ సందర్భంగా మూల పెద్దమ్మ జాతర కు ఆహ్వానించిన మండల టిడిపి నాయకులు

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా

గడివేముల శ్రీ మూల పెద్దమ్మ అమ్మవారి జాతర సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి, టిడిపి నందికొట్కూరు నియోజకవర్గం ఇన్చార్జి గౌరూ వెంకట్ రెడ్డి చేతుల మీదుగా మూల పెద్దమ్మ అమ్మవారి జాతర గోడపత్రికను విడుదలచేసి జాతరకు ఆహ్వానించిన సహకార సంఘం అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి,ఆలయ చైర్మన్ రమణారెడ్డి, ఆలయ అధికారి హనుమంతరావు, గడివేముల మాజీ సర్పంచ్ మాజీ జెడ్పిటిసి సీనియర్ నాయకులు సీతారామి రెడ్డి, దేశం కృష్ణారెడ్డి, దేశం వెంకటేశ్వర రెడ్డి, దేశం నారాయణ రెడ్డి, బిడుదూ రి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్ బాషా, బిడుదురి సతీష్ కుమార్ రెడ్డి, యాకూబు వలి, నడిపి చిన్న నాగన్న, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్యానికి చేరువలో పన్ను వసూళ్లు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 10:

అనుకున్న లక్ష్యానికి ఇంటి పన్నులు వసూలు చేయడంలో అధికారులు సఫలీకృతమవుతున్నారు. ఈ నెల 15వ తేదీలోగా అన్ని గ్రామ పంచాయతీలలో వంద శాతం పన్నులు వసూలు చేయాలని అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శులు పన్నువసూళ్లలో మునిగితేలుతున్నారు. మండల స్థాయి అధికారులు సైతం గ్రామాలలో పర్యటిస్తూ కార్యదర్శులను అప్రమత్తం చేస్తున్నారు. మంగళవారం ఎంపీడీవో గాయత్రి సంతజూటూరు గ్రామ సచివాలయం సందర్శించి పన్ను వసూళ్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం ఈర్నపాడు గ్రామాన్ని సందర్శించారు. ఈర్నపాడు గ్రామం తో పాటు కడమల కాలువ గ్రామపంచాయతీలకు కార్యదర్శులు లేకపోవడంతో ఇంచార్జి కార్యదర్శులు పన్ను వసూళ్లను నెట్టుకొస్తున్నారు. ఈ రెండు గ్రామాలు సమస్యాత్మకాలు అయినప్పటికీ పన్ను వసూళ్లలో మాత్రం అధికారులు తెలివిగా వ్యవహరిస్తూ రెండు గ్రామాలలో అనుకున్న లక్ష్యం మేరకు పన్ను వసూళ్ల ను చేయడంలో సఫలీకృతులయ్యారు.

పేద ప్రజలకు అన్యాయం జరిగితే ఊరుకోం -ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

ఆదోని రూరల్ పల్లె వెలుగు

పేద ప్రజల అవసరాల కోసం బంగారు తాకట్టు పెట్టిన పేదలను మోసం చేస్తే చూస్తూ ఊరుకోమని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఘాటుగా స్పందించారు.మంగళ వారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదోని పట్టణంలో బంగారు వ్యాపారుల మోసాలపై బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు .కౌతాళం మండలం తోవి గ్రామానికి చెందిన దేవేంద్రప్ప మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథిని కలిసి తన సమస్యను వివరించారు. బంగారం వ్యాపారుల చేత మోసపోయామని, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ సరైన స్పందన లేదని ఆయన తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే పార్థసారథి తీవ్రంగా స్పందించారు. అమాయక రైతులు, పేద ప్రజలను మోసం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. బంగారు షాపు లు వారి వ్యాపారాలు ఆర్డీవో కార్యాలయం లో రిజిస్టర్ చేసుకొని ప్రభుత్వ నిబంధనకు లో బడి వారి వ్యాపారాలు చేసుకోవాలని హెచ్చరించారు. బంగారు వ్యాపారాల సంఘం వారు కూడా దీనికి బాధ్యత తీసుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. తమ ఇష్టం వచ్చినట్లు వ్యాపారం చేసుకొని పేద ప్రజల కు అన్యాయం చేస్తే ఏశీతా వారిననియన వదిలిపెట్టేది లేదని ద్వజమెత్తారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధితులకు కచ్చితంగా న్యాయం చేసి తీరుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.?

బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో ఘనముగా సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి వేడుకలు

పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల పట్టణంలోని స్థానిక నంద్యాల టౌన్ జిల్లా బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో భారత దేశ మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి భాయ్ పూలే 129 వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా డి బి సి డబ్ల్యూ ఓ జగ్గయ్య, డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది షేక్.రియాజ్, రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు, సీనియర్ విద్యార్థి నాయకుడు పూల వెంకట్, ఎన్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగ సారి సుంకన్న మాట్లాడుతూ...సావిత్రి భాయ్ పూలే నిమ్న జాతి వర్గాల అభ్యున్నతికి కృషి చేసిందని తెలిపారు. కుల మత బెదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమా స్వరూపిణి విద్య ద్వారనే స్త్రీ కి విముక్తి కి సాధ్యపడుతుందని మహిళ హక్కుల కోసం పోరాడిన వీర వనిత అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మండల ఏ బి సి డబ్ల్యూ ఓ,మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.?

డాక్టర్ ఎమ్మెల్యే అయినా ఆదోని ప్రభుత్వ ఆసుపత్రుల దుస్థితి ఏమిటి

ఎం హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహమ్మద్.

ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని ప్రభుత్వాసుపత్రులను బాగు చేసేందుకు ఎమ్మెల్యే డాక్టర్ పార్థ సారథి కృషి చేయకపోవడం బాధాకరం. దీనిని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి తీవ్రంగా ఖండిస్తోంది. మహిళా శిశు ఆసుపత్రి లో సోమవారం రోజు వందలాది గర్భిణులు స్కానింగ్ కోసం గంటల తరబడి వేచి చూడాల్సి రావడం, రద్దీ ఎక్కువగా ఉండటం, స్కానింగ్ యంత్రాల కొరత కారణంగా వారు నరకయాతన అనుభవించాల్సి రావడం చూస్తే గుండె తరుక్కుపోయింది. ఆదోనిలో పేదలుగా పుట్టడమే ఆ మహిళలు చేసిన పాపమా అని ఎమ్మెల్యే పార్థసారథి ప్రశ్నిస్తున్నాము. ఎమ్మెల్యేగా గెలిచి రెండేళ్లు అవుతున్నా ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పనితనం సోషల్ మీడియాను దాటి ముందుకు సాగడం లేదు. అసెంబ్లీ లో వంద శాతం హాజరు ఉన్న ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ఆదోని పట్టణంలో మాత్రం ఇరవై శాతం హాజరు కూడా లేకపోవడంతో ఆదోని నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి అందని ద్రాక్షగా మారింది మరియు ఇబ్బందులు తప్పడంలేదు. కావున ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఆదోని నియోజక వర్గంలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని ఆదోని ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేకుంటే ఎమ్మెల్యే పార్థసారథి నిర్లక్ష్య పాలన పై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ఫిర్యాదు చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరిస్తున్నాము.

అంగరంగ వైభవంగా సుంకుల పరమేశ్వరి దేవి బోనాల పండుగ

సుంకులమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తున్న గ్రామస్తులు.

భక్తిశ్రద్ధలతో సుంకుల పరమేశ్వరి పూజలు.

పల్లె వెలుగు బండి ఆత్మకూరు.

బండి ఆత్మకూరు మండలంలోని చిన్నదేవలాపురం మజర బరకాల కాలనీ గ్రామంలో సుంకుల పరమేశ్వరి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మొక్కలు తీర్చుకున్నారు. గ్రామంలో వెలసిన సుంకులమ్మ అమ్మవారికి ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గ్రామస్తులు మొక్కులు సమర్పిస్తారు. కాలనీకి చెందిన సీనియర్ టిడిపి నాయకులు తాటికొండ బుగ్గ రాముడు,యువ నాయకుడు తాటికొండ మహేష్ బాబు, ఉమామహేశ్వరి,మేఘన తదితరులు సుంకులమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకొని బోనాలు సమర్పించారు. కాలనీ వాసులంతా అమ్మవారికి కాయ కర్పూరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు... ఈ కార్యక్రమంలో తెలుగంగ ప్రాజెక్ట్ జిల్లా వైస్ చైర్మన్ కంచర్ల మనోహర్ చౌదరి, మైనార్టీ నాయకుడు జాకీర్ ఖాన్, మధు రెడ్డి, కొత్తూరయ్య, నందయ్య, అంజాద్, రంగస్వామి, తాటికొండ మల్లిఖార్జున, మాధవ,అబ్దుల్ రజాక్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నంద్యాల ప్రతినిధి. మార్చి 10 (పల్లె వెలుగు):

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మరియు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి నిషిద రాజ్ సూచనల మేరకు మరియు నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు సూచనల మేరకు నంద్యాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు నూకల లక్ష్మీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శ్రీ శక్తి పంచకం అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి సురవరం గీతామాధురి పాల్గొనడం జరిగింది,అదేవిధంగా రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి బత్తిని స్వాతి , అభిరుచి మధు ,డాక్టర్ ఇంటి ఆదినారాయణ గారు , డాక్టర్ యశోద ,డాక్టర్ శ్రీదేవి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పాల్గొని మహిళలకు వారి ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది .అదేవిధంగా ఈ కార్యక్రమంలో మహిళలకు ఆరోగ్యం పైన అవగాహన కల్పిస్తూ ఎగ్జిబిషన్ మరియు ఆయుర్వేదిక్ స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో భారతీయ జనతా మహిళా మోర్చా నాయకులు కార్యకర్తలు నంద్యాలలోని మహిళా మణులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

వక్ఫ్ ఆస్తుల రక్షణ - మైనారిటీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుని ఆర్థికంగా ఎదగాలి

ముస్లిం సోదరీమణులకు కుట్టు మిషన్ల పంపిణీ

మంత్రులు ఎన్.ఎం.డి. ఫరూక్, టి.జి. భరత్ వెల్లడి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ముస్లిం మైనారిటీలు తమలో ఉన్న నైపుణ్యాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం స్థానిక ఉస్మానియా కాలేజీ సమీపంలోని టి.జి.వి. షాదీఖానాలో మైనారిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్ కూడా పాల్గొన్నారు. వక్ఫ్ ఆస్తులు సమాజ హితం కోసమే: మంత్రి ఫరూక్(ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ, వక్ఫ్ బోర్డు పరిధిలో ఉన్న అత్యంత ఖరీదైన భూములను వివాదాలకు తావులేకుండా మైనారిటీల సంక్షేమం కోసం వినియోగించుకోవాలని సూచించారు. గత ఐదేళ్ల పాలనలో మైనారిటీల సంక్షేమం కుంటుపడిందని విమర్శిస్తూ, కూటమి ప్రభుత్వం మళ్లీ కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరుకు చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. గతంలో తమ హయాంలోనే ఉర్దూ యూనివర్సిటీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, హజీరా ఉమెన్స్ కాలేజీ వంటి సంస్థలను నెలకొల్పినట్లు గుర్తుచేశారు. నేడు పంపిణీ చేసిన 141 కుట్టు మిషన్లను (యూనిట్ ధర రూ. 6,400) మహిళలు సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల అభివృద్ధికి కృషి: మంత్రి టి.జి. భరత్ పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ, జిల్లాలో గత ప్రభుత్వం వక్ఫ్ కమిటీలను వేయకుండా మైనారిటీలకు అన్యాయం చేసిందని, కూటమి ప్రభుత్వం రాగానే కమిటీలను పునరుద్ధరించినట్లు తెలిపారు. కర్నూలు ఉర్దూ యూనివర్సిటీ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని, అవసరమైతే సొంత నిధులు కూడా వెచ్చిస్తామని పేర్కొన్నారు. బుధవారిపేటలోని 5 ఎకరాల వక్ఫ్ భూమిని మీవీజు కి కేటాయిస్తే చిన్న తరహా పరిశ్రమల ద్వారా స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని, దీనిపై చర్యలు తీసుకోవాలని మంత్రి ఫరూక్ ను కోరారు. మసీదు, షాదీఖానా కమిటీలు నిస్తేజంగా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని ప్రక్షాళన చేస్తామని భరోసా ఇచ్చారు.(విద్యే అభివృద్ధికి మార్గం: జేసీ నూరుల్ కమర్ జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ, ముస్లింలు నూతన విద్యా విధానాన్ని అందిపుచ్చుకోవాలని, అప్పుడే సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోగలరని తెలిపారు. జిల్లాలో సుమారు 3 లక్షల మంది ఉన్న ముస్లిం మైనారిటీలు ముఖ్యంగా నర్సింగ్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో ఉన్న అవకాశాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ కార్పొరేషన్ ఎండి ఏ. శేఖర్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సబిహ పర్వీన్, హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, నాయకులు మహమ్మద్ ఖాన్, మహబూబ్ ఖాన్, జియావుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రుణాలు మంజూరు చేయాలి

202627 పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్‌కు

రూ.14,576 కోట్లు.

జిల్లా రెవెన్యూ అధికారి డి. రాము నాయక్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అర్హులైన లబ్ధిదారులకు విస్తృతంగా రుణాలు మంజూరు చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విజయవంతమైన అమలుకు బ్యాంకులు ఆర్థిక సహకారం అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి. రాము నాయక్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డి సి సి), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (బి ఎల్ ఆర్ సి) సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆర్బీఐ ఎల్డీఓ రామకృష్ణ, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ నరసింహారావు, నాబార్డ్ డిడిఎం కార్తీక్, ఎల్డిఎం రవీంద్ర కుమార్, లైన్ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ రాము నాయక్ మాట్లాడుతూ జిల్లాలో బ్యాంకులు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా రైతులు, స్వయం ఉపాధి పొందే యువత మరియు మహిళా సంఘాలకు రుణాల మంజూరులో బ్యాంకులు మరింత చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ప్రధానమంత్రి ముద్రా యోజన, స్టాండ్ అప్ ఇండియా, పీఎంఎఫ్‌బీవై, పీఎంస్వనిధి వంటి పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు రుణాలను సకాలంలో మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. అలాగే వ్యవసాయ రుణాలు, పంట రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో ప్రాధాన్యత రంగ రుణాల పంపిణీ లక్ష్యాలను బ్యాంకులు తప్పనిసరిగా చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న రుణ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకులు మరియు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నాబార్డ్ డిడిఎం కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్రంలో సాగుచేసే ప్రధాన పంటలకు వ్యాల్యూ చైన్ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదన్నారు. రైతులకు మెరుగైన ఆదాయం అందించేందుకు షేడ్ నెట్స్, పాలీహౌస్‌లు, కోల్డ్ స్టోరేజ్‌లు, ప్రాసెసింగ్ యూనిట్లు, గ్రేడింగ్ మరియు ప్యాకింగ్ వంటి మౌలిక సదుపాయాలు అవసరమని తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో ఉద్యానవన పంటలకు ఎగుమతి అవకాశాలు ఉన్నప్పటికీ, స్థానిక బ్యాంకుల నుంచి ఎగుమతి క్రెడిట్ పొందడంలో వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో బనగానపల్లె, బేతంచెర్ల ప్రాంతాల నుంచి ఎగుమతులను మరింత ప్రోత్సహించే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అగ్రి క్లినిక్ అండ్ అగ్రి బిజినెస్ సెంటర్స్ (ఏ సి & ఏ బి సి) పథకం కింద నంద్యాల జిల్లాలో ఇప్పటివరకు యూనిట్లు మంజూరు కాలేదని పేర్కొన్నారు. రైతులు మరియు యువతలో అవగాహన పెంచేందుకు బ్యాంకుల్లో బ్రోచర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ పథకంలో ప్రాజెక్టు ఖర్చుపై 40 శాతం వరకు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ పి ఓ ఎస్) కు ప్రాధాన్యత రంగ రుణాల కింద బ్యాంకులు సహకారం అందించాలని, ప్రతి బ్యాంకు కనీసం 40 శాతం ఎఫ్ బి ఓ లకు రుణాలు అందించే లక్ష్యంతో ముందుకు రావాలని సూచించారు. ఆర్బీఐ ఎల్డీఓ రామకృష్ణ మాట్లాడుతూ 2025 జూలై నుండి 2026 జూన్ వరకు నిర్వహిస్తున్న కె వై సి ప్రక్రియ గురించి వివరిస్తూ గడువు ముగియడానికి మూడు నెలలు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో అన్ని బ్యాంకులు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రియాశీల ఖాతాల్లో కూడా అనేక కేవైసీ లు పెండింగ్‌లో ఉండటం ఆందోళనకరమని తెలిపారు. కేవైసీ ప్రక్రియను సులభతరం చేసేందుకు ఖాతాలను రెండు గ్రూపులుగా విభజించినట్లు తెలిపారు. ఫోకస్డ్ గ్రూప్‌లో క్రియాశీల ఖాతాలు మరియు ఒక సంవత్సరం కంటే తక్కువ కాలంగా నిలిచిపోయిన ఖాతాలు ఉంటాయని, రెండవ గ్రూప్‌లో ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలంగా నిలిచిపోయిన ఖాతాలు మరియు డి ఈ ఎఫ్ ఖాతాలు ఉంటాయని వివరించారు. మార్చి నెలాఖరు నాటికి ఫోకస్డ్ గ్రూప్‌కు చెందిన అన్ని ఖాతాల కేవైసీ లను పూర్తి చేసి పెండెన్సీని సున్నా స్థాయికి తీసుకురావాలని బ్యాంకులకు సూచించారు. ఈ ప్రక్రియను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ స్వయంగా పర్యవేక్షిస్తున్నందున బ్యాంకులు అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవాలని తెలిపారు. మొత్తం 4243 బ్యాంకుల్లో సుమారు 15 బ్యాంకుల్లోనే 99.68 శాతం కె వై సి పెండెన్సీ నమోదైందని, అందువల్ల ఆయా బ్యాంకులు తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ జాబితాలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏపీజీబీ, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కోటక్ మహీంద్రా బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్, కర్ణాటక బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూకో బ్యాంక్ మరియు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నాయని తెలిపారు. ఈ బ్యాంకులు తక్షణమే స్పందించి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అంతకుముందు ఎల్డిఎం రవీంద్ర కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద కేటాయించిన లక్ష్యాల సాధనలో బ్యాంకులు సాధించిన ప్రగతిని కమిటీకి వివరించారు. అనంతరం డిజిటల్ పేమెంట్స్ మరియు నాబార్డ్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫేక్ డాక్యుమెంట్ తో భూమి కబ్జా యత్నం? పోరుమామిళ్ల లో చక్కర్లు కొడుతున్న ఫేక్ డాక్యుమెంట్స్ రైతులు తస్మాత్ జాగ్రత్త

పోరుమామిళ్ల: మార్చి 10 (పల్లె వెలుగు)

వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం లచ్చంపల్లె గ్రామంలో సర్వే నెం.42/1లో ఉన్న భూమిపై వివాదం చెలరేగింది. మాజీ సైనికుడు నాగిరెడ్డి రామచంద్రారెడ్డి తనకు ప్రభుత్వం కేటాయించిన భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు కుట్ర జరుగుతోందని మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. 1994లో పోరుమామిళ్ల మండలం లచ్చంపల్లె గ్రామం సర్వే నెం.42/1లో ఖాతా నెంబర్ 35లో ఉన్న 3.62 ఎకరాల భూమిని ప్రభుత్వం తనకు కేటాయించిందని ఆయన తెలిపారు. ఇదే విధంగా తన భూమి పక్కనే తన అన్నకు కూడా భూమి ఇచ్చినట్లు చెప్పారు. తాను ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉండటం వల్ల, తన అన్న (నాగిరెడ్డి శంకర్ రెడ్డి) సాగు చేస్తానని చెప్పడంతో భూమిని అతని ఆధీనంలో ఉంచినట్లు తెలిపారు. అయితే తరువాత తన అన్నే భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించాడని, పక్కనే ఉన్న వ్యక్తి అక్రమంగా 20 గదులు నిర్మించాడని ఆరోపించారు. ఆ వ్యక్తి మరియు తన అన్న కలిసి భూమిని కబ్జా చేయడానికి

ప్రయత్నిస్తున్నారని తెలిపారు. 2025 సెప్టెంబర్ 12న కూలీలతో ఫెన్సింగ్ వేయిస్తున్న సమయంలో అవతల వ్యక్తి వచ్చి అడ్డుకున్నాడని చెప్పారు. భూమి తమ అన్న అమ్మేశాడని చెప్పడంతో, ఆధారాలు చూపించాలని అడిగితే చూపించాల్సిన అవసరం లేదని బెదిరించారని పేర్కొన్నారు. ఈ విషయంపై అప్పటి ఎస్సై ఆర్వీ కొండారెడ్డి ఇరువురిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి తన వద్ద ఉన్న డాక్యుమెంట్లు పరిశీలించారని, భూమిపై సర్వహక్కులు తనకే ఉన్నాయని తెలిపారని అన్నారు. అయితే అవతల వ్యక్తి మాజీ ఎమ్మెల్యే భర్త జె. ప్రభాకర్ అగ్రిమెంట్ చూపించాడని తెలిపారు. ఆ అగ్రిమెంట్‌పై ఉన్న సంతకం తనది కాదని అనుమానం రావడంతో ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపగా, (లిఅడ్మిటెడ్ సిగ్నేచర్స్ (ఎ ఎస్ 1ఎ ఎస్ 11) మరియు స్పెసిమెన్ సిగ్నేచర్(ఎస్ ఎస్ 1, ఎస్ ఎస్ 2)లితో పోల్చి చూడగా, క్వశ్చన్డ్ సిగ్నేచర్ (క్యూ 1) తనది కాదని ఫోరెన్సిక్ పరీక్షలో నిర్ధారణ అయ్యిందని తెలిపారు) అన్ని లీగల్ డాక్యుమెంట్లు తన దగ్గర ఉన్నప్పటికీ, నకిలీ అగ్రిమెంట్‌తో భూమిని కబ్జా చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం తన పొలంలోకి వెళ్లకుండా కంచె వేసి అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ రక్షణ ఇవ్వలేమని చెప్పారని తెలిపారు. ఆర్డీఓ, ఎమ్మార్వోలకు కూడా ఫిర్యాదు చేయగా, ఎమ్మార్వో పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని లేఖ ఇచ్చినా కూడా పోలీసులు రక్షణ కల్పించలేదని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తాను మీడియా ముందుకు రావాల్సి వచ్చిందని, జిల్లా అధికారులు వెంటనే జోక్యం చేసుకుని తనకు న్యాయం చేయాలని మాజీ సైనికుడు నాగిరెడ్డి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. కావున జిల్లా అధికారులు విచారణ జరిపి తన భూమికి రక్షణ కల్పించాలని ఆయన కోరుతున్నారు.

గ్రీన్‌ఫీల్డ్ రోడ్డుకు భూములియ్యం -గిరిజన రైతులు

గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు ఇచ్చేదిలేదని రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మర్లకుంటతండా, మంగలిగడ్డతండా, పోతుబండతండాలకు చెందిన గిరిజన రైతులు అధికారులకు తేల్చి చెప్పారు. ఆర్డీవోకు తేల్చి చెప్పిన గిరిజన రైతులు. గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు ఇచ్చేదిలేదని రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మర్లకుంటతండా, మంగలిగడ్డతండా, పోతుబండతండాలకు చెందిన గిరిజన రైతులు అధికారులకు తేల్చి చెప్పారు. గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న సదరు తండాల రైతులతో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో అనంతరెడ్డి సమావేశమయ్యారు. గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు ఏర్పాటుకు రైతులు భూములిచ్చి సహకరించాలని ఆయన కోరారు. రోడ్డు నిర్మాణం కోసం మూడు తండాలకు చెందిన 35 ఎకరాల భూమిని సేకరించనున్నట్టు పేర్కొన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు తగిన పరిహారం ఇస్తామని తెలిపారు. కానీ రైతులు మాత్రం అందుకు ససేమిరా అన్నారు. బతుకుదెరువు లేకుండా చేసే అభివృద్ధి తమకెందుకని ప్రశ్నించారు.

అంతుచిక్కని వ్యాధితో 8400 కోళ్లు మృతి

పల్లె వెలుగు

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అందె గ్రామంలో ఒక కోళ్ల రైతుకు తీరని నష్టం వాటిల్లింది. అంతుచిక్కని వ్యాధి సోకడంతో ఒకేసారి వేల సంఖ్యలో కోళు మృతి చెందడం స్థానికంగా కలకలం రేపుతోంది. ఖమ్మంలో ఫలించిన బీఆర్ఎస్ పోరాటం..311 మంది బాధితులకు రేపు పట్టాలు చేతికొచ్చే దశలో మూగజీవాల మృత్యుఘోష అందె గ్రామానికి చెందిన రంగనబోయిన కుమార్ అనే రైతు తన కోళ్ల ఫారంలో సుమారు నెల రోజుల వయస్సు గల కోళ్లను పెంచుతున్నారు. అన్నీ సవ్యంగా సాగుతున్న సమయంలో, సోమవారం నుండి కోళ్లకు ఏదో తెలియని వ్యాధి సోకింది. ఒక్కొక్కటిగా కోళ్లు కొట్టుకుంటూ చనిపోవడం ప్రారంభమైంది. కేవలం రెండు రోజుల్లోనే సుమారు 8400 కోళు మృత్యువాత పడ్డాయి. కోళ్లు అమ్మకానికి సిద్ధంగా ఉన్న తరుణంలో ఇలా జరగడంతో రైతు కుమార్ తీవ్ర ఆవేదనకు గురయ్యారు. సుమారు 20 లక్షల వరకు నష్టం వాటిల్లిందని ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. అప్పులు తెచ్చి కోళ్ల ఫారం నిర్వహిస్తున్నానని, ఇప్పుడు ఇంత భారీ నష్టం వాటిల్లడంతో కోలుకోలేని స్థితికి చేరుకున్నానని వాపోయారు. ఏదో అంతుచిక్కని వైరస్ సోకడం వల్లే ఈ ఘోరం జరిగిందని ఆయన అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సాయం కోసం వేడుకోలు..భారీ నష్టంతో కుదేలైన తమ కుటుంబాన్ని ప్రభుత్వం మరియు పశుసంవర్ధక శాఖ అధికారులు స్పందించి ఆదుకోవాలని కుమార్ వేడుకుంటున్నారు. తక్షణమే వెటర్నరీ అధికారులు వచ్చి కోళ్ల మరణానికి గల కారణాలను విశ్లేషించి, ఇతర రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు:రాయపాటి శైలజ

మహిళలను వేధింపులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ హెచ్చరించారు.సోమవారం ఉదయం నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మహిళా జన సున్వాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను మహిళా కమిషన్ ఎదుట విన్నవించి అర్జీలు సమర్పించారు.పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారుల సమక్షంలో మహిళల సమస్యలను చైర్‌పర్సన్ రాయపాటి శైలజ క్షుణ్ణంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేలా ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును వేగంగా విచారించి బాధిత మహిళలకు న్యాయం చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన రాయపాటి శైలజ, జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8వ తేదీ నుంచి 13వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా జన సున్వాయి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో మొదటిసారిగా నెల్లూరులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి మహిళల సమస్యలను నేరుగా తెలుసుకున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.మంగళగిరిలోని మహిళా కమిషన్ కార్యాలయానికి చాలా మంది మహిళలు తమ సమస్యలతో రావడం కష్టసాధ్యమవుతుందని పేర్కొన్న ఆమె, అలాంటి మహిళల కోసమే కమిషన్ స్వయంగా వారి చెంతకు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపే విధంగా ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మందికి పైగా మహిళలు తమ సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చారని, ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి పరిష్కారం చూపుతామని తెలిపారు. ఎక్కువగా గృహహింస, వెట్టిచాకిరి, వృద్ధులను వేధించడం మొదలైన ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు. కొన్ని సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గం చూపినట్లు తెలిపారు.సమాజంలో ఏ ఒక్క మహిళ కూడా బాధపడకుండా ఉండేలా రాష్ట్ర మహిళా కమిషన్ కట్టుబడి పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు.తొలుత నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ కి ఆర్డీవో అనూష ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్, జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి, లీగల్ కౌన్సిలర్ పూజిత, సీఐ సుబ్బారావు, సోషల్ వెల్ఫేర్ డీడీ శోభారాణి, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వే నంబర్ 993లో 'సర్కారు' భూమి కబ్జా

పల్లె వైలుగు

సర్వే నంబర్ 993లో 'సర్కారు' భూమి కబ్జా: ప్రభుత్వ భూములకు రక్షణ కరువైంది. సామాన్యుడు గజం స్థలం ఆక్రమిస్తే జరిమానాలు విధించే అధికారులు, కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తి కళ్లముందే కబ్జాకు గురవుతున్నా 'నిమ్మకు నీరెత్తినట్లు' వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సర్వే నంబర్ 993లోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా వెలుస్తున్న అపార్ట్‌మెంట్ల నిర్మాణం ఇప్పుడు స్థానికంగా పెను దుమారం రేపుతోంది. ఈ భూ ఆక్రమణపై స్థానిక రాజకీయ నాయకులు గత కొంతకాలంగా పోరాటం చేస్తూనే ఉన్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నర్సింహా గౌడ్, మాజీ కౌన్సిలర్ మరియు బీజేపీ నాయకులు ఎడ్ల రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు ఆదెల్లి రవీందర్, నందారం రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోకల శ్రీనివాస్, సత్యనారాయణ స్థానికులు పలుమార్లు జిల్లా కలెక్టరును కలిసి ఫిర్యాదు చేశారు. 'ప్రజావాణి' కార్యక్రమంలో వినతి పత్రాలు సమర్పించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఎంఆర్వో కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు తిరిగినా ఫలితం లేకపోవడంతో అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విలేజ్ మ్యాప్ చెబుతోంది ఒకటయితే.. జరుగుతోంది మరొకటి! "మేము ఇక్కడే పుట్టి పెరిగాము. మా తాతల కాలం నుండి ఏది ప్రభుత్వ భూమి, ఏది ప్రైవేటు భూమి అనే హద్దులు మాకు స్పష్టంగా తెలుసు. విలేజ్ మ్యాప్ పరిశీలిస్తే సర్వే నంబర్ 993 స్పష్టంగా ప్రభుత్వ భూమి అని కనిపిస్తోంది. ఇంత జరుగుతున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు?" అని స్థానిక నాయకులు మీడియా ముఖంగా ప్రశ్నిస్తున్నారు. ఎంతమంది ఫిర్యాదులు చేసినా, నిరసనలు తెలిపినా నిర్మాణ పనులు మాత్రం నిరాటంకంగా, మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నాయి. దీని వెనుక అధికారులు కబ్జాదారుల మధ్య లోపయాకారి ఒప్పందాలు ఉన్నాయనే గుసగుసలు స్థానికంగా బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారులే కళ్లు మూసుకుంటే, ఇక సామాన్యులకు దిక్కెవరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారదర్శకత నిరూపించుకోవాలి. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే విచారణ జరిపి నిర్మాణాలను నిలిపివేయాలని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు తమ పారదర్శకతను నిరూపించుకోకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరిస్తున్నారు.

అలిపిరి వద్ద నోట్ల కట్టల కలకలం

పల్లె వైలుగు

తిరుపతిలోని అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద మంగళవారం భారీగా నగదు పట్టుబడటం స్థానికంగా సంచలనం సృష్టించింది. శ్రీవారి దర్శనం కోసం వెళ్తున్న భక్తుల వాహనాలను టీటీడీ విజిలెన్స్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి వద్ద సంచి నిండా నోట్ల కట్టలు కనిపించాయి. ఆ వ్యక్తి వద్ద సుమారు 65 లక్షల రూపాయల నగదు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సరైన పత్రాలు లేకుండా ఇంత పెద్ద మొత్తంలో డబ్బు తరలిస్తుండటంతో విజిలెన్స్ అధికారులు వెంటనే ఆ నగదును స్వాధీనం చేసుకున్నారు. అధికారులు విచారించగా ఆయన వింత సమాధానం.. పట్టుబడిన వ్యక్తిని అధికారులు విచారించగా ఆయన వింత సమాధానం చెప్పారు. తిరుమలలో భక్తులు హుండీలో వేసే నాణేలను మార్చుకోవడానికి ఈ నగదును తీసుకువెళ్తున్నట్లు సదరు వ్యక్తి వివరించారు. అయితే ఆ నగదుకు సంబంధించి ఎటువంటి చట్టబద్ధమైన ఆధారాలు చూపించకపోవడంతో అధికారులు అతని మాటలను నమ్మలేదు. సమాధానాలు పొంతన లేకుండా ఉండటంతో విజిలెన్స్ సిబ్బంది ఆ వ్యక్తిని మరియు నగదును తదుపరి విచారణ కోసం అలిపిరి పోలీసులకు అప్పగించారు. పోలీసుల లోతైన దర్యాప్తు..అలిపిరి పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి నగదు మూలాలపై ఆరా తీస్తున్నారు. ఇంత పెద్ద మొత్తం ఎక్కడి నుంచి వచ్చింది మరియు దీని అసలు యజమాని ఎవరనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఒక కుటుంబం కూడా అలిపిరి వద్ద నగదు ఉన్న బ్యాగును మర్చిపోగా అధికారులు దానిని తిరిగి అప్పగించిన ఘటన జరిగింది. కానీ ఈ తాజా కేసులో నగదు పరిమితికి మించి ఉండటంతో పోలీసులు దీని వెనుక ఉన్న అసలు కారణాలను బయటకు తీసే పనిలో ఉన్నారు.

యదేచ్ఛగా గ్రావెల్ మట్టి తరలింపు -ఇబ్బందుల్లో ప్రయాణికులు

ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్న టిప్పర్లు..

మహానందిలోని వెంచర్లకు తరలింపు..భయందోళనలో భక్తులు. సిరివెళ్ల పరిధిలోని వజ్రాల ఎర్ర వంకా వాగు సమీపంలో తవ్వకాలు..చోద్యం చూస్తున్న సిరివెళ్ల మండలం అధికారులు. టిప్పర్లను సీజ్ చేసి మట్టి తవ్వకాలను నిలిపివేయాలి.

మహానంది, పల్లె వైలుగు

సిరివెళ్ల మండల పరిధిలో నుంచి తరలిస్తున్న గ్రావెల్ మట్టితో మహానంది మండల గాజులపల్లె–నంద్యాల జాతీయ రహదారి గ్రావెల్ మట్టి రవాణాతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పగటిపూట సుమారు పది టిప్పర్ల ద్వారా గ్రావెల్ మట్టిని వేగంగా రవాణ చేయండంతో తీవ్ర ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. .దీనిని అడ్డుకోవాల్సిన అధికారులు కనీసం అటువైపు కూడా కన్నెత్తి చూడకపోవడంతో వారు మరింత రెచ్చిపోతున్నారనే విమర్శలున్నాయి. సిరివెళ్ల మండల పరిధిలోని వజ్రాల వంక వాగు సమీపంలో జెసిబి మిషన్ తో మట్టిని తవ్వి మహానందిలోని వెంచర్లకు మహానంది క్షేత్ర మాడ వీధుల గుండా తెల్లవారుజామున తరలించడం ద్వారా భక్తులు, ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. దారి పొడవునా ఎక్కడ చూసినా మట్టి టిప్పర్‌లతో రహదారి రద్దీగా దర్శనమిస్తున్నాయి. ప్రతీ నిత్యం రోడ్డుపై మట్టి బెడ్డలు పడిపోవడంతో, వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని వాహనదారులు తెలిపారు.టిప్పర్ల ద్వారా గ్రావెల్,ఎర్రమట్టిని సుమారు వంద ట్రిప్పుల వరకు రవాణా చేస్తున్నా ఏ అధికారికి కనిపించకపోవడం పలు అనుమానాలకు, ఆరోపణలకు తావిస్తోంది.నిత్యం రద్దీ ప్రాంతం కావడంతో వాహనాలు అతివేగంగా మట్టిని తీసుకు వెళ్తున్న సమయంలో, ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామస్తులు, వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా 225 కెవి పెద్ద లైన్ సమీపంలో జననివాసయోగ్యానికి ఎలా సాధ్యం అవుతుంది? అధికారులు ఈ వెంచర్లకు ఎలా అనుమతిస్తారు ఎలా?అని గ్రామస్తులు ప్రజలు, విమర్శిస్తున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా మట్టిని అక్రమంగా తరలించే టిప్పర్లను,అక్రమార్కులపై జిల్లా ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ పథకాలు సులభంగా ప్రజల వద్దకు చేరాలి

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై మార్చి 12న తేదీన ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.

ములుగు జిల్లా బ్యూరో మార్చి 10

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు మరింత సులభంగా చేరాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై మార్చి 12వ తేదీన ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, ఫైల్ క్లియరెన్స్, మార్చి12న సర్పంచ్, కౌన్సిలర్ లకు ఏర్పాటు చేయనున్న శిక్షణ కార్యక్రమంపై సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధుల పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వం నిర్వహిస్తున్న మొదటి కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వారి భాగస్వామ్యం కీలకంగా ఉంటుందని శిక్షణ కార్యక్రమంలో కార్యచరణ ఉద్దేశం ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా తెలియజేయాలన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యత పది థీమ్స్ ప్రధాన అంశాలపై ప్రజా ప్రతినిధులు వారి పాత్రను స్పష్టంగా వివరిస్తూ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు సి.హెచ్.మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ గది నుంచి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ, ఫైల్స్ క్లియరెన్స్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. క్షేత్ర స్థాయి సందర్శనలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ల భాగస్వామ్యం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో ఉండటం గమనించినట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి 12వ తేదీన స్థానిక ప్రజా ప్రతినిధులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి ప్రజా ప్రతినిధికి ఆహ్వానం అందేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం వివిఐపి, వి.ఐ.పి. లకు ఆహ్వానం అందేలా జాగ్రత్తలు పాటించినట్లు అన్నారు. శిక్షణ కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు అవసరమైన ఆహారం, ఇతర ఏర్పాట్లు కూడా కల్పించామని, ఆడియో, వీడియో వ్యవస్థ సరిగ్గా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు.శిక్షణ కార్యక్రమంలో ఉదయం సెషన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ, 10 థీమ్స్ లో వివిధ శాఖల ద్వారా చేపట్టే పనులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంపై అవగాహన కల్పిస్తామని, లంచ్ అనంతరం పిఆర్ చట్టం, మున్సిపల్ చట్టంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ వీడియో సమావేశంలో డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, డి డబ్ల్యు ఓ ప్రేమలత, డిఇఓ సిద్ధార్థ రెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి చదువుతున్న పట్టణ ఆర్యవైశ్య విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 10 పల్లె వెలుగు

ఆవోపా చీఫ్ ఎడిటర్ రాంప్రసాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆవోపా శాశ్వత సేవానిధి కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు పట్టణంలోని ఆవోపా సేవాసదన్ లో పట్టణంలో చదువుతున్న 25 మంది ఆర్యవైశ్య పదవ తరగతి విద్యార్థులకు సరస్వతీ పూజా కార్యక్రమం ఏర్పాటు చేసి 10 వేల రూపాయల విలువ గల పరీక్షకు సంబంధించిన మెటీరియల్ అందజేశారు ఈ కార్యక్రమానికి అవోపా కమిటీ మెంబర్స్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, విద్యార్థులు హాజరయ్యారు అనంతరం సరస్వతి మాత పూజా కార్యక్రమం అనంతరం, విద్యార్థులకు వేద పండితులు వేద ఆశీర్వచనము చేశారు పట్టణ అవోపా సేవా కార్యక్రమాల గురించి కొనియాడారు జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్న ఆంగ్ల ఉపాధ్యాయులు రాంప్రసాద్ విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన మెలుకువలు సూచనలు తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలి -జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో మార్చి 10

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందని మొదటి విడతలో మంజూరు అయిన లబ్ధిదారులు తమ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వెంకటాపూర్ మండల కేంద్రంలో, నల్ల గుంట, ఎల్లారెడ్డి పల్లె గ్రామాలలోని నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను, గ్రామాల్లో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటాపూర్, నల్ల గుంట, ఎల్లారెడ్డి పల్లె, గ్రామాల్లో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని , వాటిలో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తి అయ్యాయని, మిగిలినవి ఏ.ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ ను లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇప్పించి ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు నిర్మాణం అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయా అని ఆరా తీశారు. ఏ కారణాల చేత ఇండ్ల నిర్మాణాలు పెండింగ్ లో ఉన్నాయి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలో మిగిలి ఉన్న నిర్మాణ పనులను కూడా పూర్తి చేస్తే చివరి బిల్లు కూడా వస్తుందని త్వరగా పూర్తి చేసుకొని ఉగాది పండుగ వరకు గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు. మంజూరు చేసిన ఇళ్లను లబ్ధిదారులు ఏప్రిల్ నెలలో పనులు ప్రారంభించక పోతే రద్దు చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఇల్లు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రత ద్వారా అనేక రకాల సీజనల్ వ్యాధులను నివారించవచ్చని అన్నారు.పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని స్వచ్ఛమైన పరిసరాల నిర్మాణానికి సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి సూర్యనారాయణ, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ, రామప్ప ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మెన్ మిల్కురి ఐలయ్య, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు 'ఆదర్శ' విద్యార్థి ఎంపిక

అనంతపురం పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నూజివీడులో ఈనెల 11 నుండి 13వ తేదీ వరకు జరగనున్న రాష్ట్రస్థాయి ఆర్చరీ (విలువిద్య) పోటీలకు ఆదర్శ విద్యా మందిర్ హై స్కూల్ విద్యార్థి జి. రాకేష్ ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన విద్యార్థి ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ బి. తిమ్మయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, రాకేష్ రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థిని పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బి. రమ మాధవి, డైరెక్టర్ బి. హరికిషన్, సుదర్శన్ మరియు విలువిద్య శిక్షకుడు ఎన్.వి. రాజు తదితరులు పాల్గొని రాకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం విభాగం నూతన కమిటీ ఎన్నిక

-రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా-ప్రెస్ రిలేషన్ గా సీనియర్ పాత్రికేయులు గడ్డం ఈరన్న

పల్లెవెల్లుగు కోసిగి:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం విభాగం నూతన కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా-ప్రెస్ రిలేషన్ కోసిగి మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గడ్డం ఈరన్న నియమితులయ్యారు.ఈ మేరకు ఆయన పత్రిక ప్రకటన ద్వారా వెల్లడించారు. అఖిలభారత పద్మశాలి సంఘం అనుబంధంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం విభాగం నూతన కమిటీ నందు రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా-ప్రెస్ రిలేషన్ గా నియమించినందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కమిటీ సభ్యులను ఆశీర్వదించడానికి విచ్చేసిన అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామితో పాటు అనేక రాష్ట్రాల నుంచి విచ్చేసిన పద్మశాలి కుల పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి పద్మశాలి సామాజిక వర్గం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ సంఘ నిర్మాణం కోసం కృషి చేస్తూ రాగదేవ్వవులకు అతీతంగా అందరికీ సహకరిస్తూ,సంఘ నియమ నిబంధనలు పాటిస్తూ,సంఘ పెద్దలకు,సూచనలు,సలహాలు స్వీకరిస్తూ సంఘం అభివృద్ధికి పాటు పడతానని,అదే విధంగా చేపట్టిన ఈ పదవి పట్ల బాధ్యతగా పనిచేస్తానని గడ్డం ఈరన్న తెలియజేశారు. సంఘానికి ఎన్నుకోబడిన గడ్డం ఈరన్నకు కోసిగి పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎంగలి ఆంజనేయ, జార బండి నరసింహులు,గడ్డం శ్రీనివాసులు,గడ్డం శ్రీరాములు, క్యాథరి వెంకటేష్,మాణిక్య రాజు,జి.ఎన్ ఈరన్న,పద్మశాలి సంఘం యూత్ అధ్యక్షులు వగ్గాని చంద్ర,హోటల్ రామాంజనేయులు,తాయన్న, జార్ బండి శ్రీనివాసులు, మెడికల్ బాబు,నీలి రామాంజనేయులు, రాఘవేంద్ర, రాజేష్,సురేష్,మంత్రాలయం పాత్రికేయుల బృందం,కోసిగి పాత్రికేయుల మిత్రులు,పద్మశాలి గణేష్ యూత్ మిత్ర బృందం, శ్రేయోభిలాషులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

బేతంచెర్ల పట్టణం నందు తరచూ పైపు లైన్ లీకేజీలు

పల్లె వెలుగు బేతంచెర్ల (మార్చి 10)

బేతంచెర్ల పట్టణంలో శేషారెడ్డి హై స్కూల్ నుండి ఒక కిలో వృథగా పోవుటయే గాక,ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలుగు చున్నాయి.మెయిన్ రోడ్ వెంట నిరంతరం నీరు వృధా అవుతుంది. నీరు కలుషితమై, రోగాలు వచ్చే అవకాశం ఉన్నది. ప్రస్తుతం బేతంచెర్ల శేషారెడ్డి హై స్కూల్ ఎదురుగా పైపు లైన్ లీకేజి పనులను మంగళవారం నగర పంచాయితి కమీషనర్ హరిప్రసాద్ ఆదేశాలతో, పంచాయితి కార్మికులు లీకేజి పనులను పొక్లైన్ సహాయంతో చేపట్టారు. వాటర్ మెన్ నాగన్న, బి.నాగరాజు మరియు పంచాయితి వర్కర్స్ మరమ్మత్తులు చేస్తున్నారు.వేసవిని దృష్టిలో ఉంచుకొని నీరు వృధా కాకుండా, తరచూ పైపు లైన్ లీకేజి గాకుండా తగు పరిష్కారం చేయాలని నగర పంచాయితీ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాలలో ఘనంగా "ప్రజా దర్బార్".

అర్జీలను స్వయంగా స్వీకరించి, అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి ఫరూక్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరించడమే ధ్యేయంగా రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఫరూక్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి వద్ద నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. సమస్యల తీవ్రతను బట్టి అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి, జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... "ప్రజల చెంతకే పాలనను తీసుకురావాలన్నది మన ప్రభుత్వ సంకల్పం అని. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదన్నారు. అర్జీదారులకు సత్వర న్యాయం జరిగేలా చూడటమే మా ప్రాధాన్యత అన్నారు. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం మరియు తెలుగుదేశం పార్టీ పక్షాన నిరంతరం అందుబాటులో ఉంటాం" అని హామీ ఇచ్చారు.

రాజ్యాధికారం కోసం పోరాడాలి

పల్లె వెలుగు

రాజ్యాధికారం కోసం బీసీలు ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి తెలిపారు. ఉద్యమాలతోనే బీసీల సమస్యలు పరిష్కారం. శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ పిలుపు

రాజ్యాధికారం కోసం బీసీలు ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి తెలిపారు. బీసీలకు బడ్జెట్ కేటాయింపు విషయంలో రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయంపై బీసీ డెమోక్రటిక్స్ జేఏసీ చైర్మన్ కోల జనార్దన్ అధ్యక్షతన, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ నేతృత్వంలో సోమవారం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. కాచిగూడ అభినందన్ హోటల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో బీసీ, ఉద్యోగ, ప్రజా, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీలు బండా ప్రకాశ్, ఎల్ రమణ, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టీ చిరంజీవులు, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీ వీ హనుమంతరావు, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బీ ఎస్ రాములు, చెరుకు సుధాకర్, తదితరులు హాజరయ్యారు.

సైన్స్ వారోత్సవాల్లో బేతంచెర్ల మోడల్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ

బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (మార్చి 10) :--

బేతంచర్ల మండలం గోరుమానుకొండ మోడల్ స్కూల్ విద్యార్థులు నంద్యాలలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ వారోత్సవాల్లోని నాలుగు విభాగాల్లో అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. నేటితరం సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించిన డిబేట్ కాంపిటీషన్ లో 8వ.తరగతికి చెందిన సాయి దత్త మొదటి బహుమతిని, ప్రపంచ మహిళా శాస్త్రవేత్తలు వారి ప్రత్యేకతలు అనే అంశంపై జరిగిన క్విజ్ కాంపిటీషన్ లో 8.వ.తరగతి చదివిన అబ్దుల్ రహీం ద్వితీయ బహుమతిని, నిత్య జీవితంలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఆవశ్యకత దాని పరిణామాలు అనే అంశంపై జరిగిన సెమినార్ విభాగంలో 8.వ.తరగతి చెందిన అబ్దుల్ అజీమ్ ద్వితీయ బహుమతిని, శాస్త్ర సాంకేతిక రంగానికి సంబంధించిన పోస్టర్ మేకింగ్ విభాగంలో 8.వ. తరగతి చెందిన మధు బాబు ద్వితీయ బహుమతిని, పొందారు. ఉపాధ్యాయులకు జరిగినజిల్లా స్థాయి డిబేట్ కాంపిటీషన్ లో బేతంచర్ల మోడల్ స్కూల్ కెమిస్ట్రీ ఉపాధ్యాయులు శ్రీ. విజయభాస్కర్ మొదటి బహుమతిని పొందారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారి పి. జనార్దన్ రెడ్డి మరియు డోన్ డిప్యూటీ డి.ఈ.ఓ శివరామిరెడ్డి గారి చేతుల మీదుగా బహుమతులు ఆదుకోవడం జరిగింది. విద్యార్థులను జిల్లా స్థాయి సైన్స్ వారోత్సవాలకు సిద్ధపరచిన సైన్స్ ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ టి.మరియదాసు అభినందించారు.

ఆర్ బుక్కాపురం లో వైభవంగా గ్రామ దేవతల ఉత్సవాలు

ఉత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (మార్చి 10) :--

మండలం పరిధిలోని ఆర్ బుక్కాపురం గ్రామంలో మంగళవారం గ్రామ దేవతల దేవర మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నాగమల్ల కుంట గ్రామంలో వైసీపీ నాయకులు ఎద్దుల మధుమోహన్ రెడ్డి, ఎద్దుల మహేశ్వర రెడ్డి మొక్కుబడి కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి బుగ్గన తో పాటు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, ఎంపీటీసీ మునేశ్వర రెడ్డి, మండల వైసిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ మూర్తు జావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కాజా హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, వైస్ ఎంపీపీ రంగస్వామి, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర్ రెడ్డి,టౌన్ కన్వీనర్ షేక్ పిట్టల జాకీర్ హుస్సేన్, వైసీపీ నాయకులు బొల్లవరం శ్రీనాథ్ రెడ్డి, మనుమోహన్ రెడ్డి, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, బుక్కాపురం గ్రామ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూపర్ సిక్స్' హామీలు ఏవి? పట్టణ సమస్యలపై ఎర్రజెండా గర్జన

నంద్యాలలో ఏడో రోజూ హోరెత్తిన 'ప్రజానిధి' సేకరణ..

ప్రభుత్వంపై సీపీఐ నిప్పులు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం, ఎన్నికల ముందు ఊదరగొట్టిన 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని సీపీఐ నాయకులు దుయ్యబట్టారు. నంద్యాల పట్టణంలో మంగళవారం పద్మావతి నగర్, సలీమ్ నగర్, చామకాల్వ, ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగం తదితర ప్రాంతాల్లో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ప్రజానిధి' సేకరణ కార్యక్రమం ఏడో రోజుకు చేరుకుంది. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సమితి సభ్యులు పి. మురళీధర్ నాయకత్వంలో రెండు బృందాలుగా విడిపోయి, ఇంటింటికీ, షాపులకు తిరిగి ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రంగనాయుడు, మురళీధర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులను సాకుగా చూపి గ్యాస్ ధరలను పెంచడం పేద, మధ్యతరగతి మహిళల నడ్డి విరుస్తోందని విమర్శించారు. నేటి డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థల విజృంభణతో స్థానిక చిరు వ్యాపారులు జీవనోపాధిని కోల్పోతున్నారని, షాపుల అద్దెలు, కరెంట్ బిల్లులు కూడా చెల్లించలేక వ్యాపారాలు మూసివేసే దయనీయ స్థితికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో వేసవికాలం ప్రారంభం కాకముందే కొన్ని ప్రాంతాలలో నీటి ఎద్దడి మొదలైందని, అధికారులు తక్షణమే స్పందించి త్రాగునీరు సక్రమంగా అందేలా చూడాలని వారు కోరారు. ముఖ్యంగా పద్మావతి నగర్, సలీమ్ నగర్ ప్రాంతాలలో డ్రైనేజీ పూడికలు తీయక మురుగునీరు నిలిచిపోయి, దోమల బెడద తీవ్రమైందని మండిపడ్డారు. పట్టణంలో కనీసం ఫాగింగ్ చేయించే నాథుడే కరువయ్యారని అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, నూతన రోడ్ల నిర్మాణం చేపట్టినప్పటికీ, సరైన ప్రణాళిక లేకపోవడంతో ట్రాఫిక్ సమస్య మరింత జటిలమవుతోందని వారు పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం. పట్టణంలో సొంతిల్లు లేని నిరుపేదలు వేలల్లో ఉన్నారని, వారి బతుకులు అద్దె ఇళ్లకే పరిమితమవుతున్నాయని నాయకులు ఆవేదన చెందారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అర్హులైన నిరుపేదలందరికీ 2 సెంట్ల స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలే అజెండాగా సాగుతున్న ఈ నిధి సేకరణకు నంద్యాల వ్యాపారులు, సామాన్యుల నుంచి అపూర్వ మద్దతు లభిస్తోందని, సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు డి. శ్రీనివాసులు, నాగరాముడు, పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లపై ప్రజలు పూర్తిస్థాయి సంతృప్తి చెందాలి

కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు నగరంలోని అన్న క్యాంటిన్ల నిర్వహణపై ప్రజలు పూర్తి స్థాయి సంతృప్తి చెందాలని, వాటి సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం ఆయన పాత బస్టాండ్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి, ప్రజలకు అందించే భోజనం నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలపై ఆరా తీశారు. అనంతరం నోడల్ అధికారులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. క్యాంటీన్లలో అందించే ఆహారం తాజాగా, శుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. భోజన తయారీ నుంచి పంపిణీ వరకు అన్ని ప్రక్రియలను నోడల్ అధికారులు ప్రతిరోజు పరిశీలించి ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్వచ్ఛత పనులు, తాగునీరు వంటి అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

భక్తుల క్షేమమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యం -కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

కర్నూలు వైపు నుండి శ్రీశైలం మల్లన్న దర్శనార్థం వెళ్లే భక్తులు ఓవర్‌లోడ్‌తో వాహనాలపై ప్రయాణించకండి . సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదు. వాహనాలలో వంట గ్యాస్ సిలిండర్లు రవాణా చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి.

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి కర్నూలు జిల్లా మీదుగా శ్రీశైలం వెళ్లే భక్తులు వాహనాల్లో ఓవర్‌లోడ్‌తో ప్రయాణించకూడదని, సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. శ్రీశైలం దేవస్థానాన్ని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు వెళ్తున్న నేపథ్యంలో కొన్ని వాహనాల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కించుకొని ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఆటోలు, జీపులు, ట్రాక్టర్లు మరియు ఇతర చిన్న వాహనాల్లో ఓవర్‌లోడ్‌గా ప్రయాణించడం వల్ల ప్రాణాపాయం కలగవచ్చని హెచ్చరించారు. భక్తులు క్రింది సూచనలు పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. భక్తులకు సూచనలు : వాహనాల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదు (ఓవర్‌లోడ్‌తో ప్రయాణించవద్దు). డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలి. వాహనం నడిపేటప్పుడు వేగం నియంత్రణలో ఉంచి ప్రమాదాలకు దూరంగా ఉండాలి. అలసటగా ఉన్నప్పుడు వాహనం నడపకుండా కొంతసేపు విశ్రాంతి తీసుకుని ప్రయాణం కొనసాగించాలి. ప్రయాణ సమయంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తినా లేదా రోడ్డు ప్రమాదాలు జరిగినా వెంటనే సమీప పోలీసులను సంప్రదించాలి. భక్తుల భద్రత కోసం పోలీసు అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించి పోలీసులకు సహకరించాలి. భక్తుల క్షేమమే పోలీసు శాఖకు ప్రధాన లక్ష్యమని , భక్తులు పోలీసులకు సహకరించి సురక్షితంగా ప్రయాణించాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు. ఓవర్ లోడింగ్ కేసులు : 2025 లో 401 కేసులు , 2026 లో ఫిబ్రవరి వరకు 43 కేసులు నమోదు చేయడం జరిగిందని కర్నూలు ఎస్పీ తెలిపారు.

రెస్టారెంట్లపై ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల ప్రభావం

చమురు సరఫరాపై భయం అవసరం లేదన్న కేంద్రం

చమురు సరఫరాపై దేశ ప్రజల్లో ఆందోళన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. దేశీయ అవసరాలకు తగ్గట్లుగా చమురును 40 దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు ప్రభుత్వం తెలిపింది. చమురు సరఫరాపై దేశ ప్రజల్లో ఆందోళన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. దేశీయ అవసరాలకు తగ్గట్లుగా చమురును 40 దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు ప్రభుత్వం తెలిపింది. గతంలో 27 దేశాల నుంచే చమురును కొనుగోలు చేయగా.. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో 40 దేశాల నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నట్లు కేంద్రం వెల్లడించింది. ఈ అంశంపై ఇప్పటికే చమురు సరఫరా దేశాలతో కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి సంప్రదింపులు జరిపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. వీలైనంత త్వరగా చమరు సరఫరా చేయాలని కోరినట్లు సమాచారం. కొన్ని దేశాలు ఇప్పటికే సరఫరా మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. దేశంలో ఎల్పీజీ ఉత్పత్తి కూడా 10 శాతం పెరిగిందని కూడా కేంద్ర వర్గాలు అంటున్నాయి. కేంద్ర ప్రకటనలు సానుకూలంగానే ఉన్నా.. దేశ ప్రజల్లో మాత్రం ఇంకా చమురు సరఫరా

విషయంలో అనుమానాలు తగ్గడం లేదు. ఎందుకంటే ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ సరఫరా విషయంలో పలు ఆంక్షలు అమలవుతున్నాయి. ముఖ్యంగా ముంబై, ఢిల్లీ, బెంగళూరు వంటి నగరాల్లో కమర్షియల్ గ్యాస్ లభ్యత తగ్గిపోవడతో రెస్టారెంట్లు ఇబ్బంది పడుతున్నాయి. ఈ నేపథ్యంలో అవసరమైతే రెస్టారెంట్లను మూయక తప్పదని రెస్టారెంట్స్ అండ్ హోటల్స్ అసోసియేషన్లు అంటున్నాయి. తగినంతగా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా లేకపోతే రెస్టారెంట్లకు సంబంధించి రోజుకు రూ.1,200 కోట్ల నుంచి రూ.1,300 కోట్ల వరకు నష్టం జరిగే అవకాశం ఉందని నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఆర్ఏఐ) వైస్ ప్రెసిడెంట్ జోరావర్ కర్లా అన్నారు. ప్రస్తుతం రెస్టారెంట్లకు తగినంతగా ఎల్పీజీ సిలిండర్ల సరఫరా లేదని, 75 శాతం వరకు రెస్టారెంట్లు వీటిపైనే ఆధారపడ్డాయని ఆయన అన్నారు. మరోవైపు ఎల్పీజీ సిలిండర్ల కొరత నేపథ్యంలో ఢిల్లీలో పలు రెస్టారెంట్లు మెనూలో మార్పులు చేశాయి. గ్యాస్ ఎక్కువగా అవసరమైన ఆహార పదార్థాల్ని జాబితా నుంచి తొలగిస్తున్నాయి. ఎల్పీజీ సిలిండర్లపైన కాకుండా.. ఎలక్ట్రిక్ కుక్కర్లపై వంటలు చేయడం ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో అవసరమైతే రెస్టారెంట్లను మూయక తప్పదని రెస్టారెంట్స్ అండ్ హోటల్స్ అసోసియేషన్లు అంటున్నాయి. తగినంతగా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా లేకపోతే రెస్టారెంట్లకు సంబంధించి రోజుకు రూ.1,200 కోట్ల నుంచి రూ.1,300 కోట్ల వరకు నష్టం జరిగే అవకాశం ఉందని నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఆర్ఏఐ) వైస్ ప్రెసిడెంట్ జోరావర్ కర్లా అన్నారు. ప్రస్తుతం రెస్టారెంట్లకు తగినంతగా ఎల్పీజీ సిలిండర్ల సరఫరా లేదని, 75 శాతం వరకు రెస్టారెంట్లు వీటిపైనే ఆధారపడ్డాయని ఆయన అన్నారు. మరోవైపు ఎల్పీజీ సిలిండర్ల కొరత నేపథ్యంలో ఢిల్లీలో పలు రెస్టారెంట్లు మెనూలో మార్పులు చేశాయి. గ్యాస్ ఎక్కువగా అవసరమైన ఆహార పదార్థాల్ని జాబితా నుంచి తొలగిస్తున్నాయి. ఎల్పీజీ సిలిండర్లపైన కాకుండా.. ఎలక్ట్రిక్ కుక్కర్లపై వంటలు చేయడం ప్రారంభించాయి.

అప్పులు, ఆస్తులు సృష్టిస్తున్నాం -మంత్రి కొలుసు పార్థసారధి

పల్లె వెలుగు

భవిష్యత్తు తరాలకు కూటమి ప్రభుత్వం అప్పులే కాకుండా ఆస్తులను సృష్టిస్తున్నామని సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసిపి బాధ్యతా రహిత పరిపాలనతో బ్యాంకులు అప్పులు ఇవ్వడం మానేశాయని, పెట్టుబడిదారులు రాష్ట్రం నుంచి వెళ్లిపోయారని విమర్శించారు. జగన్ ఐదేళ్లలో సుమారు రూ.9.74 లక్షల కోట్ల అప్పులు వారసత్వంగా ఇచ్చారని, వాటి అసలు, వడ్డీ రూ.71,800 కోట్లు చెల్లించాల్సి వస్తోందన్నారు. ఆర్థికంగా కొన్ని ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం రాజీపడటం లేదని చెప్పారు. తొలి ఏడాదిలో ప్రభుత్వ ఉద్యోగులకు రూ.20 వేల కోట్లు చెల్లించామన్నారు.

20 పాలసీలు తీసుకొచ్చి పారిశ్రామిక వేత్తలను ఆకర్షించామన్నారు. సుమారు రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి 6.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యం : మంత్రి డోలా సంక్షేమం, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో కొద్దిమందికే పరిమితమైన సంక్షేమ పథకాలను తాము అర్హులైన ప్రతి లబ్ధిదారుడికీ చేరవేస్తున్నామని చెప్పారు. జగన్ తన పాలన కాలంలో 15 శాతం హామీలను మాత్రమే అమలు చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే సూపర్‌సిక్స్ హామీల్లో 90 శాతం హామీలను అమలు చేసి సూపర్ హిట్ చేశామని చెప్పారు. ఎస్‌సి వర్గీకరణ అమలు విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బిసి రిజర్వేషన్ల అంశంపైనా ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి చర్యలు చేపటినట్లు వివరించారు.

కాంగ్రెస్ సర్కార్ 99 రోజుల ప్లాన్‌తో ఒరిగేదేమిటో

పల్లె వెలుగు

రెండేండ్ల పాలనపై ప్రజల్లో వ్యక్తమవుతున్న వ్యతిరేకత నుంచి దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ సర్కార్ మరో ప్రణాళిక రచించింది. ప్రజలను మభ్యపెట్టేందుకు కొత్త జిమ్మిక్కుకు తెరతీసింది. 'ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక' పేరుతో 99 రోజుల కార్యాచరణను ప్రకటించింది. ఈ కార్యక్రమం జూన్ 12 వరకు నిర్వహించనున్నట్టు వెల్లడించింది. రెండేండ్ల పాలనపై ప్రజల్లో వ్యక్తమవుతున్న వ్యతిరేకత నుంచి దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ సర్కార్ మరో ప్రణాళిక రచించింది. ప్రజలను మభ్యపెట్టేందుకు కొత్త జిమ్మిక్కుకు తెరతీసింది. 'ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక' పేరుతో 99 రోజుల కార్యాచరణను ప్రకటించింది. ఈ కార్యక్రమం జూన్ 12 వరకు నిర్వహించనున్నట్టు వెల్లడించింది. పాత పథకాలు రద్దు చేసి, కొత్త పథకాల కోసం ఇచ్చిన హామీలు ఎగ్గొట్టిన హస్తం నేతలు.. కొత్తగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తామంటూ కల్లబొల్లి మాటలు చెప్తున్నారు. కాంగ్రెస్ అధ్వాన పాలనపై ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతుంటే, అది పట్టించుకోకుండా, కలెక్టర్లపై కస్సుబుస్సుమంటూ సీఎం రేవంత్‌రెడ్డి చిందులు తొక్కడం విడ్డూరం. ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తుంటే సమాధానం చెప్పుకోలేని కాంగ్రెస్ పాలక పెద్దలు ప్రజలను మభ్యపెట్టేందుకు మరో కార్యక్రమం సిద్ధం చేశారు. ఈ మేరకు ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక పేరుతో అధికారులను ప్రజల్లోకి పంపించేందుకు ప్లాన్స్ రూపొందించారు. జరుగుతున్న కసరత్తుపై పలు ప్రశ్నలు వ్యక్త మవుతున్నాయి. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఆ సందర్భంగా జిల్లా కలెక్టర్లను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాం శంగా మారాయి. కలెక్టర్లే ప్రభుత్వానికి కండ్లు, చెవులు అని, వారు క్షేత్రస్థాయిలో పర్యటించకపోతే ప్రజల కష్టాలు అర్థం కావని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలేమీ సక్రమంగా అమలు చేయకుండా కలెక్టర్లను ఆడిపోసుకోవడం ఏంటో అర్థం కావడంలేదు. ఇక ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులు,

రేషన్ కార్డుల మంజూరు వంటి విషయాల్లో రాజకీయ జోక్యం పరాకాష్టకు చేరుతున్నది. కలెక్టర్ల వద్ద వేలాది ఫిర్యాదులు బుట్టదాఖలు అవుతుంటే, ప్రభుత్వం చెప్పే 'ప్రజా పాలన' ఎవరి కోసం? అనేది సామాన్యుడి ప్రశ్న. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అర్హులకు అన్యాయం జరుగుతున్నది. కలెక్టర్ల వద్ద కుప్పలుగా ఫిర్యాదులు ఉన్నాయి. కాంగ్రెస్ నేతలు చెప్పిన వారికే ఇండ్లు కేటాయిస్తున్నారని తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పెద్ద స్కామ్‌లా మారింది. నిజమైన పేదలు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. వారు దరఖాస్తు పట్టుకొని అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. అదే సందర్భంలో రాజకీయ పలుకుబడి ఉన్నవారు, పక్కా ఇండ్లు ఉన్నవారు మళ్లీ లబ్ధిదారులుగా ఎంపికవుతున్నారు. ఎంపిక ప్రక్రియలో పారదర్శకత లేకపోతే, ఈ 99 రోజుల ప్రణాళిక కేవలం అనర్హులకు పట్టాభిషేకం చేసినట్టవుతుంది. రేవంత్ సర్కార్ ప్రకటించిన 99 రోజుల ప్రణాళికను 'సినిమా డ్రామా' అని అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హరీశ్‌రావు కొట్టిపారేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేండ్లుగా చేయలేని పనిని కేవలం 99 రోజుల్లో ఎలా పూర్తిచేస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల ఆగ్రహాన్ని హరీశ్ వ్యాఖ్యలు ప్రతిబింబించాయి. ధరణి సమస్యలు, భూసేకరణ, ఇసుక మాఫియా వంటి జటిలమైన సమస్యలను మూడు నెలల్లో పరిష్కరించడం సాధ్యమేనా? ఒకవైపు ఖజానా ఖాళీగా ఉన్నదని చెప్తూ, మరోవైపు ఇన్ని పథకాలకు నిధులు ఎలా సమకూరుస్తారు? ప్రతిపక్షాల విమర్శలను కేవలం రాజకీయంగా చూడకుండా, ప్రణాళికల్లోని లోపాలను సరిదిద్దుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. కలెక్టర్లతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి సహనం కోల్పోయి మాట్లాడారు. 'ఆషామాషీగా ఐఏఎస్ కాలేరు' అంటూ కోప్పడ్డారు. ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వైఫల్యం చెందితే, అది ప్రభుత్వ పెద్దల వైఫల్యం అని కూడా ముఖ్యమంత్రి గుర్తించాలి. ఆ నష్టం కేవలం ప్రభుత్వానికే కాదు, యావత్తు రాష్ట్ర ప్రజలకు జరుగుతుంది. ప్రజా సేవకులుగా కాకుండా, అధికార పార్టీ కార్యకర్తలుగా అధికారులు వ్యవహరిస్తే ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుంది. రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అక్కడ మధ్యాహ్న భోజనం నాణ్యత అధ్వానంగా మారింది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు, అధికారులు పట్టించుకోవడంలేదు. నిరంతర నిఘా, అవినీతిరహిత పాలన ఉన్నప్పుడే మార్పు సాధ్యం. ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో జరిగే అక్రమాలు, రేషన్ కార్డుల ఏరివేతలో జరిగే రాజకీయ వివక్ష సామాన్యుడిని నిరాశకు గురిచేస్తున్నాయి. పేదవాడికి కావాల్సింది అద్భుతమైన ప్రకటనలు కాదు, ఆకలి తీర్చే రేషన్ కార్డు, తలదాచుకోవడానికి ఒక ఇల్లు, పిల్లల చదువుకు భరోసా. కానీ, క్షేత్రస్థాయిలో ఈ విజ్ఞప్తులు అధికారుల చెవికి చేరడం లేదు. 99 రోజుల ప్రణాళిక కేవలం ఎన్నికల ముందు ఇచ్చే ఒక 'బూస్ట్' లా కాకుండా, పరిపాలనలో శాశ్వత సంస్కరణలకు నాంది కావాలి. కలెక్టర్లు కేవలం అధికార పార్టీకి మొగ్గు చూపడం ఆపి, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. వారు దరఖాస్తు పట్టుకొని అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. రాజ్యాంగం పట్ల, ప్రజల పట్ల జవాబుదారీగా ఉండాలి. లేకపోతే విపక్షాలు విమర్శిస్తున్నట్లుగా ఇది మరో విఫల ప్రయోగంగా, కాలయాపన తంతుగా మిగిలిపోతుంది. ధరణి సమస్యలు, భూసేకరణ, ఇసుక మాఫియా వంటి జటిలమైన ఒక ఇల్లు, పిల్లల చదువుకు భరోసా.

ప్రజల సహకారంతో నగరానికి ప్రత్యేక గుర్తింపు

కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

నగర ప్రజల సహకారంతోనే స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెరుగైన ర్యాంకు సాధించి జాతీయ స్థాయిలో కర్నూలు నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో శానిటేషన్ ఇంస్పెక్టర్లతో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో 100 శాతం చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలని, వాణిజ్య దుకాణాల వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసుకునేలా వ్యాపారస్తులకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి వార్డులో కనీసం 100 గృహాలు హోం కంపోస్టింగ్ చేపట్టేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ బృందం, శానిటేషన్ సిబ్బంది సంయుక్తంగా 300 ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. వాహనాల మరమ్మత్తులు తక్షణమే పూర్తి చేయాలని, ముఖ్యమైన బ్లాక్ స్పాట్స్‌ల వద్ద మరిన్ని సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇంస్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్‌పై వచ్చిన ఆరోపణలు అసత్యం సగిలి గురప్ప వివరణ

పోరుమామిళ్ల మార్చి 10 (పల్లె వెలుగు)

పోరుమామిళ్ల మండలం సిద్దవరం పంచాయతీ పరిధిలోని రేషన్ దుకాణంపై ఇటీవల ఒక పత్రికలో వచ్చిన వార్తకు సంబంధించి డీలర్ తరఫున సగిలి గురప్ప వివరణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ సిద్దవరం పంచాయతీ అగ్రహారం గ్రామానికి చెందిన కటారి వెంకటకృష్ణ, గురయ్య అనే వ్యక్తులు చేసిన ఆరోపణలు నిజం కాదన్నారు. వారు చిన్నాయపల్లెకు చెందిన షాప్ నంబర్ 1110020 కు సంబంధించినవారని, కానీ సిద్దవరం గ్రామానికి చెందిన షాప్ నంబర్ 1110019 కు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. షాప్ నంబర్ 19లో రేషన్ సరుకులు డబ్బాలతో కొలిచి ఇస్తున్నారని చేసిన ఆరోపణలు పూర్తిగా అబద్ధమని ఆయన స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరుకులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. డబ్బాలతో కొలిచి పంపిణీ చేసే వారు ఎవరో గ్రామ ప్రజలకు కూడా తెలుసునని, కానీ షాప్ నంబర్ 19పై అబద్ధ ఆరోపణలు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అధికారులు గమనించి నిజానిజాలు తెలుసుకోవాలని సగిలి గురప్ప కోరారు.

పంటలను కాపాడ్తరా..పరిహారమిస్తరా

మార్చి 10 (పల్లె వెలుగు)

సీఎం రేవంత్‌రెడ్డికి రైతుల ఉసురు తాకుతది.. వారిని నిలువునా ముంచుతుండ్రు.. సాగునీరు అందక చేతికొచ్చే పంటలు మట్టి పాలవుతున్నయి.. వెంటనే నీళ్లు వదిలి పంటలను కాపాడుతారా.. ఎండిన పంటలకు నష్ట పరిహారం చెల్లిస్తారా'. సీఎంకు రైతుల ఉసురు తాకుతది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్. ధర్మాపురం రెవెన్యూ తండాల్లో ఎండిన పంటల పరిశీలన. 'సీఎం రేవంత్‌రెడ్డికి రైతుల ఉసురు తాకుతది.. వారిని నిలువునా ముంచుతుండ్రు.. సాగునీరు అందక చేతికొచ్చే పంటలు మట్టి పాలవుతున్నయి.. వెంటనే నీళ్లు వదిలి పంటలను కాపాడుతారా.. ఎండిన పంటలకు నష్ట పరిహారం చెల్లిస్తారా'.. అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధర్మాపురం రెవెన్యూ గ్రామ పరిధిలోని మాల్యాతండా, లకావత్ తండా, దుబ్బతండాల్లో సాగునీరు అందక ఎండుతున్న వరి, మక్క పంటలను ఆయన పరిశీలించారు. చేతికొచ్చే దశలో పంటలు ఎండుతున్నాయని గిరిజన రైతులు ఎర్రబెల్లి ముందు కన్నీరు పెట్టగా ఆయన చలించిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్లుండీ ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు.

యువ జంట ఆత్మహత్యాయత్నం.. యువతి మృతి

మార్చి 10 (పల్లె వెలుగు)

నంద్యాల జిల్లా మహానంది గ్రామానికి చెందిన యువ జంట వేర్వేరు ప్రదేశాల్లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటనలో యువతి మృతి చెందగా, యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకుఁ మహానందికి చెందిన శివకుమార్ (ఎస్‌సి,మేదరి), స్వప్న (21) (ఎస్‌సి) ప్రేమించుకున్నారు. అబ్బాయి తల్లిదండ్రులు వివాహానికి ఒప్పుకోకపోవడంతో సోమవారం ఇరు కుటుంబాల వారు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. స్టేషన్‌లో ఇరు కుటుంబాలు మాట్లాడుతుండగానే స్టేషన్ బయట స్వప్న మెడలో శివకుమార్ పసుపుతాడు కట్టారు. ఈ వివాహాన్ని శివకుమార్ కుటుంబ సభ్యులు నిరాకరించారు. ఆ తర్వాత యువతిని వారి కుటుంబ సభ్యులు తమ ఇంటికి తీసుకువెళ్లారు. తల్లిదండ్రులు పెళ్లిని నిరాకరించడంతో మంగళవారం ఉదయం మనస్తాపంతో శివకుమార్ తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నంద్యాలలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న యువతి మహానంది గ్రామ సమీపంలోని జినశంకర తపోవనం వద్ద చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికులు గమనించి పోలీసులు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శివకుమార్ తల్లిదండ్రులే తమ కుమార్తె మృతికి కారణమని స్వప్న బంధువులు, కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎండ తీవ్రతపై అప్రమత్తం -హోంమంత్రి అనిత

హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్-2026 ఆవిష్కరణ

మార్చి 10 (పల్లె వెలుగు)

రాష్ట్రంలో పెరుగుతోన్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి ప్రాణ, పశు నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను హోం, విపత్తు నిర్వహణశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. ఎండ తీవ్రత, వడగాడ్పులు విషయంలో సంసిద్ధతపై హోం, విపత్తు నిర్వహణశాఖ సమావేశాన్ని తాడేపల్లిలోని ఎపిఎస్‌డిఎంఎ కార్యాలయంలో అధికారులతో ఆమె మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 'హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్-2026'ను మంత్రి ఆవిష్కరించారు. విపత్తు నిర్వహణ సంస్థ, ఆర్‌టిజిఎస్ నుంచి అందే వడగాడ్పుల హెచ్చరికలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ, వారిని అప్రమత్తం చేయాలని కలెక్టర్లకు మంత్రి సూచించారు. ఒక్క ప్రాణం కూడా వడదెబ్బ వల్ల పోకూడదనే లక్ష్యంతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వడదెబ్బ బారిన పడేవారి కోసం ఆస్పత్రుల్లో ప్రత్యేక బెడ్లు, మందులు, అంబులెన్సులను సిద్ధం చేయాలని వైద్యశాఖను ఆదేశించారు. బస్టాండ్లు, మార్కెట్లు, కూడళ్లు, పర్యాటక ప్రాంతాల్లో తప్పనిసరిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్‌జిఒలు, కమ్యూనిటీ గ్రూపుల ద్వారా మజ్జిగ, మంచినీరు పంపిణీ చేయాలని సూచించారు. అలాగే ఎండల దృష్ట్యా గృహ అవసరాలకు విద్యుత్ అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేసవి సెలవుల్లో పిల్లలు చెరువులు, నీటి కుంటలు వద్ద ఆడుకునే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నందున అటువంటి చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్‌జిఒలు, కమ్యూనిటీ గ్రూపుల ద్వారా మజ్జిగ, మంచినీరు పంపిణీ చేయాలని సూచించారు. అలాగే ఎండల దృష్ట్యా గృహ అవసరాలకు విద్యుత్ అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేసవి సెలవుల్లో పిల్లలు చెరువులు, నీటి కుంటలు వద్ద ఆడుకునే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నందున అగ్నిమాపకశాఖ తప్పనిసరిగా హాస్పిటల్స్, హోటళ్లు, ప్రైవేటు బిల్డింగ్స్‌లో వైరింగ్, ఇతర ఫైర్‌సేఫ్టీ అంశాల్లో తనిఖీ చేయాలన్నారు. అలాగే ఎండ తీవ్రత సమాచారం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని స్టేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 నెంబర్లు ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో విపత్తు నిర్వహణ సంస్థ ఎమ్‌డి ప్రఖర్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్, నెతన్యాహు దురహంకారం-మోడీ మౌనం

మార్చి 10 (పల్లె వెలుగు)

